# మనం
## కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల-పెద్దపల్లి-అసిఫాబాద్-మంచిర్యాల

ఆదివారం | 26 | ఏప్రిల్ | 2026 | పేజీలు 13 | www.manamepaper.com




# ఆరోగ్య కేంద్రం ఎంతగానో ప్రజలకు ఉపయోగపడుతుంది

- ప్రభుత్వ ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్
- అంబారిపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం


జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం అంబారిపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (గ్రాఎజ)ను వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మన తెలంగాణ ప్రభుత్వం ప్రజపాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు పథకాలు అమలు చేస్తున్న నేపథ్యంలో శనివారం అంబర్పేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించడం చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ప్రజల ఆరోగ్యం పరిరక్షణలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాల విస్తరణలో భాగంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అంబారిపేటతో పాటు సమీప గ్రామాల ప్రజలు కూడా ఈ కేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరారు. వైద్య సిబ్బంది ప్రజలకు సానుభూతితో సేవలు అందించాలని సూచించారు. ఈ కేంద్రంలో అవుట్ పేషెంట్ సేవలు, ప్రసూతి సేవలు, టీకా కార్యక్రమాలు, ప్రాథమిక చికిత్సలు అందించబడతాయని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంలో కూడా ఈ కేంద్రం ముఖ్య పాత్ర పోషిస్తుందని..

2లో..

కోరుట్ల ఏప్రిల్ 25 (మనం న్యూస్)

# ప్రజా పాలనలో అభివృద్ధి పరుగులు

- రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు



**సుల్తానాబాద్ ఏప్రిల్ 25 (మనం న్యూస్) :** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 12 వ వార్డులో శనివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు. కౌన్సిలర్ అమీరి శెట్టి శ్రావణి రాకేష్ లతో పాటు స్థానిక నేతలు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు కి ఘన స్వాగతం పలికారు. అనంతరం కాలనీలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాల కాలంలో కోట్లాది రూపాయలతో సుల్తానాబాద్ మున్సిపల్ ను అభివృద్ధి పరిచామని ఒక్క 12వ వార్డు లో నే గతంలో 60 లక్షల రూపాయల పనులు చేపట్టగా ప్రస్తుతం 98 లక్షల రూపాయల సిసి రోడ్ల నిర్మాణం పనులు చేపడుతున్నట్లు వివరించారు. 100% అభివృద్ధి చేపట్టడమే..

- మిగతా 2వ పేజీలో..

# ఏప్రిల్ నెలాఖరులోగా లబ్ధిదారులకు అందించాలి

- జంగాలపల్లి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద వసతులు పూర్తి చేయాలి
- జంగాలపల్లి, పాములపేట లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చర్యలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

2లో..



## బాలల భద్రత, రక్షణ, సంక్షేమంలో
# జిల్లా అగ్రభాగాన నిలవాలి




**కరీంనగర్ ఏప్రిల్ 25(మనం బ్యూరో) :** ఈనెల 27వ తేదీ నుంచి మే 2 వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బాలల భద్రత రక్షణ సంక్షేమంపై వారం రోజులపాటు కొనసాగనున్న కార్యక్రమంలో కరీంనగర్ జిల్లాను అగ్ర భాగాన ఉంచేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమ శాఖకు సంబంధించిన అన్ని పథకాలు కార్యక్రమాలపై గ్రామ గ్రామానా విస్తృతంగా ప్రజలకు అవగాహన పెంపొందించాలని సూచించారు.

2లో..

## ఆరోగ్య కేంద్రం ఎంతగానో ప్రజలకు ఉపయోగపడుతుంది

మొదటి పేజీ తరువాయి




చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో శుభ్రత, పోషకాహారం, ఆరోగ్య నియమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అలాగే నిత్యం వైద్యులు అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అంబారిపేట గ్రామానికి, పరిసర గ్రామాలకు ఈ పిహెచ్ సీ ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కేంద్రం ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలు, వృద్ధులకు అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఆరోగ్య సేవలను సమర్థవంతంగా అందించేందుకు తగిన సిబ్బంది, ఔషధాలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభంపై హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో ఇలాంటి సదు-పాయం ఏర్పాటు కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డిఓ జివాకర్ రెడ్డి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి సుజాత, డిప్యూటీ డిఎంహెచ్వో జైపాల్ రెడ్డి, తహసీల్దార్ రమేష్, ఎంపీడీవో శంకర్, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో అభివృద్ధి పరుగులు

మొదటి పేజీ తరువాయి

లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం 500 రూపాయలకు గ్యాస్, జీరో కరెంట్ బిల్లు, తెల్ల రేషన్ కార్డులు, ఇందిరమ్మ గృహాలు, సన్న బియ్యం, ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల రూపాయలకు పెంచి పేదలను ఆదుకుంటున్నామని అలాగే ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించామని త్వరలో భీమా పథకాన్ని సైతం తీసుకువస్తున్నామని తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని పావల వడ్డీ రుణాలు అందించామన్నారు. 2 లక్షల రూపాయల వరకు మహిళలకు అందిస్తున్నామని మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు రుణాలు అందిస్తున్నామని బస్సులు ఇతర వ్యాపారాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. సాధారణ మరణం పొందిన వారికి రెండు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని అలాగే మాధవశాత్తు మరణించిన వారికి పది లక్షల రూపాయలను అందిస్తున్నామని తెలిపారు. గతంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న ప్రభుత్వం చేసిన పాపమే మున్సిపల్ కు శాపంగా మారిందని ఎలాంటి అభివృద్ధి పనులను నిర్వహించలేదని అన్నారు. గత ప్రభుత్వం చేయని పనులను సైతం రెండున్నర సంవత్సరాల కాలం లోనే చేసి చూపమని గత పాలకులు సుల్తానాబాద్ ను భ్రష్టు పట్టించారని ప్రస్తుతం సుల్తానాబాద్ అన్ని విధాలుగా అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, స్థానిక కౌన్సిలర్ అమీరిశెట్టి శ్రావణి రాకేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,పలు వార్డుల కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఏప్రిల్ నెలాఖరులోగా లబ్ధిదారులకు అందించాలి

గోదావరిఖని, ఏప్రిల్ 25 (మనం న్యూస్): రామగుండం (జంగాలపల్లి)లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఏప్రిల్ నెలాఖరులోగా లబ్ధిదారులకు అందజేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. శనివారం రామగుండం మండలంలోని జంగాలపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణశ్రీ తో కలిసి పరిశీలించి, మౌలిక వసతులపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఇళ్ల వద్ద నీరు, విద్యుత్, రహదారులు తదితర ప్రాథమిక సదుపాయాలను త్వరితగతిన పూర్తి చేసి, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించాలని స్పష్టం చేశారు. అనంతరం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జంగాలపల్లి, పాములపేటలో ప్లాట్లు పొందిన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇళ్లను కూడా మంజూరు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రామగుండం మండలంలోని న్యూ మారేడుపాకలో ఆర్ ఌ ఆర్ కాలనీ పరిశించి, ఆ భూములను రెవెన్యూ శాఖకు కేటాయించి, ఆర్ ఌ ఆర్ పట్టాలు మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో ఆర్ డి ఓ గంగయ్య, రామగుండం తహసీల్దార్ రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బాలల భద్రత రక్షణ సంక్షేమంలో జిల్లా అగ్రభాగాన నిలవాలి

మొదటి పేజీ తరువాయి



శనివారం రాత్రి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బాలల భద్రత రక్షణ సంక్షేమ వారం కార్యక్రమాలపై మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సఖి స్వధార్ చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయవంతంపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 27 నుంచి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బాలల భద్రత రక్షణ సంక్షేమ వారం కార్యక్రమాలను ఒక ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని పేర్కొన్నారు. మహిళ శిశు సంక్షేమంలో సిడిపిఓల పాత్ర కీలకమని అంగన్వాడీ సెంటర్ల నిర్వహణ మాతా శిశు సంరక్షణ విషయంలో అత్యుత్తమ సేవలందించాలని సూచించారు. పట్టణాలు గ్రామాల్లో ప్రజాప్రతినిధులకు మహిళా శిశు సంక్షేమ శాఖ నిర్వహిస్తున్న కార్యక్రమాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. తద్వారా వారంతా సంక్షేమ కార్యక్రమాలు విజయవంతానికి తగిన సహాయ సహకారాలు అందిస్తారనీ ప్రభుత్వ లక్ష్యం సిద్ధిస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పక్కా ప్రణాళికతో కార్యక్రమం విజయవంతానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. సైబర్ మోసాలు డ్రగ్ నియంత్రణ చిన్నారులపై వేధింపుల నిరోధానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్లను అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే జిల్లా మహిళా సంక్షేమ అధికారి సరస్వతి డిపిఓ జగదీశ్వర్ చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సంపత్ యాదవ్ సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ లక్ష్మి, సిడిపివోలు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## త్వరలోనే సూరమ్మ ప్రాజెక్టు కుడి కాలువ పనులు ప్రారంభం

**-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**-పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌తో కలిసి ప్రాజెక్టు పరిశీలించిన విప్**



కోరుట్ల ఏప్రిల్ 25 (మనం న్యూస్) :త్వరలోనే సూరమ్మ ప్రాజెక్టు కుడి కాలువ పనులు ప్రారంభం కానున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. శనివారం ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఇరిగేషన్ అధికారులతో కలిసి కలికోట సూరమ్మ ప్రాజెక్టు పనులు పరిశీలించి, కుడి కాలువ నిర్మాణం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించిన విప్, పనుల వేగాన్ని పెంచాలని అధికారులకు కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పూర్తిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. గత సమావేశం తర్వాత జరిగిన పనులను అడిగి తెలుసుకున్నారు.. ప్రస్తుతం బండ్ నిర్మాణం పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి అధికారులు విప్ కు సూచించారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి, భీమారం, కథలాపూర్ మండలాల రైతులకు సాగు, త్రాగునీటి అవసరాలను తీర్చే కీలక ప్రాజెక్ట్ అయిన కలికోట సూరమ్మ చెరువు అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయన్నారు. త్వరలోనే కుడి ఎడమ కాలువల నిర్మాణం పనులు ప్రారంభమవుతాయని తెలిపారు.. ఎడమ కాలువ సుమారు 14 కిలోమీటర్ల మేర, కుడి కాలువ 19 కిలోమీటర్లు పూర్తిచేయాలని లక్ష్యంతో ముందుకు పోతున్నట్లు పేర్కొన్నారు.. కాలువలో భూమి కోల్పోతున్న భూ నిర్వాసితులకు సుమారు 45 కోట్లు విడుదల చేయడం జరిగింది అని తెలిపారు.. ఎడమ కాలువ నిర్మాణం కలకోట నుండి చింతకుంట వరకు భూసేకరణ పూర్తయిందని అధికారులు తెలిపారని అన్నారు.. వారం రోజుల్లో కాలువల నిర్మాణ పనులు ప్రారంభమవుతాయనీ రైతులకు పెద్ద ఎత్తున పాల్గొనలని పిలుపునిచ్చారు. పనుల అమలు పర్యవేక్షణకు ప్రతి 11 రోజుకు ఒకసారి సమీక్ష సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశాల్లో పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై చర్చించి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించే ప్రాజెక్టులో కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టును చేర్చారని తెలిపారు..ఈ ప్రాజెక్ట్ పూర్తయితే సుమారు 43 వేల ఎకరాలకు సాగునీరు అందనున్నట్లు అధికారులు తెలిపారు.

# మరోమారు గోల్డెన్ హ్యాండ్ షేక్

**-ఆలోచనలో సింగరేణి**

**-స్పష్టత ఇవ్వని కార్మిక సంఘాలు**

**-ఆందోళనలో కార్మికులవర్గం**

కాసిపేట, ఏప్రిల్ 25 (మనంన్యూస్)సింగరేణి లో మరోమారు గోల్డెన్ హ్యాండ్ షేక్ పథకం అమలుకు సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనలు చేస్తున్నట్టు జరుగుతున్న ప్రచారంతో కార్మికుల్లో చర్చనీయాంశమైంది. అట్టి అనుమానాలు నివృత్తి చేయాల్సిన అధికార కార్మిక సంఘాలు పట్టినట్టుగా వ్యవహరిస్తుండడం పట్ల వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అయితే అసెంబ్లీ వేదికగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నోటివెంట, సంస్థలో అవసరానికి మించి ఉద్యోగులు వున్నారని, ఆర్థికబారం పడుతున్నదని, మెడికల్ బోర్డ్ లో అక్రమాలు జరిగాయని, విజిలెన్స్ విచారణ, తదితర మాటలు కార్మికులను ఆలోచనలో పడేశాయి. ఈ నేపథ్యంలో వన్ టైం సెటిల్మెంట్ కింద కార్మికులను సంస్థ నుండి గెంటివేసేందుకే గోల్డెన్ హ్యాండ్ షేక్ పథకం తీసుకురావడానికి భట్టి మాటలను కార్మికులు అన్వయిస్తున్నారు. దాదాపు 26 ఏళ్ల కింద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలో వున్న టీడీపీ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు గోల్డెన్ హ్యాండ్ షేక్ పథకం అమలు చేశారనీ గుర్తు చేశారు. సింగరేణి అప్పుల్లో కూరుకుపోయి, కాయిలపడ్డ కంపనీ గా ఉందని, అంతే కాకుండా కార్మికులు అధికంగా ఉన్నారని, ఆర్థికంగా నష్టాల్లో ఉన్న కంపనీ మనుగడ కష్టమని ఆరోపణలతో, 2001 నుండి 2007 వరకు గోల్డెన్ హ్యాండ్ షేక్ పథకం అమలు చేసి 20 వేల మంది కార్మికులను గెంటివేశారని కార్మికులు అంటున్నారు. ఇలా గోల్డెన్ హ్యాండ్ షేక్, గైరాజర్ పేరుతో కార్మికుల డిస్మిస్, కంపల్సరి రిటైర్మెంట్,



వాలంటరీ రిటైర్మెంట్ ఇలా పలు పథకాల పేరిట లక్ష ఇరవై వేలు ఉన్న కార్మికులను, 50 వేల మందికి కుదించినట్టు పేర్కొన్నారు. ఆనాడు సమైక్యవాద తెలుగుదేశం ప్రభుత్వం లో పలు కారణాలు చూపెడుతూ కార్మికులను విధులనుండి గెంటివేసిన విధానాలు నేడు తెలంగాణ ప్రభుత్వంలో కానవస్తున్నాయని సీనియర్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నాడు, నేడు అధికారంలో అవే కార్మిక సంఘాలు**

చంద్రబాబు ప్రభుత్వం హయాంలో సింగరేణి లో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎఐటియుసి, ప్రస్తుతం కంపనీ గుర్తింపు సంఘంగా అదే చుక్క గుర్తు కార్మిక సంఘం గా ఉండడం, కార్మికులు విశేషంగా చెపుతున్నారు. నాడు గోల్డెన్ హ్యాండ్ షేక్, గైరాజర్ కార్మికుల డిస్మిస్, డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ స్కీమ్ రద్దు, సింగరేణిలో సంస్కరణలు సమయంలో ఉన్న కార్మిక సంఘాలు యిపుడు అధికార హోదా లో ఉండడం తో కొంత ఆందోళన చెందుతున్నామని అంటున్నారు. మరల మిగులు కార్మికులు, నష్టాల్లో కంపనీ, గోల్డెన్ హ్యాండ్ షేక్ లాంటి మాటలు ప్రచారంలోకి రావడం ప్రాధాన్యత సంతరించుకున్నాయి అని అంటున్నారు. ఏమైనా కార్మికులకు అన్యాయం చేసే పథకాల అడ్డుకునేందుకు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు పూర్తి బాధ్యత వహించాలని మెజార్టీ కార్మికులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ సర్కార్ చేతల ప్రభుత్వం కాదు.. మాటల గారడి ప్రభుత్వం..!

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి**



గంగాధర, ఏప్రిల్ 25,( మనం న్యూస్ ): కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వం కాదని, మాయ మాటల గారడి ప్రభుత్వమని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు. శనివారం రోజున చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి శ్రేణుల, బి ఎల్ ఏ 2 ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరుపై ప్రజలంతా తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ అడ్డగోలు హామీలు వాగ్దానాలు చేసిందని, ముఖ్యంగా వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని మాయ మాటలు చెప్పి ప్రజానీకాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాయ మాటలతో, గారడి విద్యలతో సర్కార్ ను నడిపించడానికి అష్ట కష్టాలు పడుతుందన్నారు. అసలు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఆరు గ్యారెంటీలు, 420 హామీలు నెరవేర్చాలని ఆలోచన, సోయి ఏమాత్రం లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. ముఖ్యంగా కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకారం ప్రతి ఏటా ఎకరానికి రైతు భరోసా కింద రూ. 15000 ఇస్తామని ప్రకటించి, రూ. 12 వేలకు కుదించిందన్నారు. ఆ రైతు భరోసా కూడా సక్రమంగా ఇవ్వకుండా మూడుసార్లు ఎగ్గొట్టిందని, ప్రస్తుతం ఎన్ని ఎకరాలు ఉన్న ఒక ఎకరానికి మాత్రమే రైతు భరోసా అందించి, మిగతా విడతల వారీగా అందిస్తామని రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేస్తూ ఇబ్బంది పెడుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా పంటల కోతలు మొదలయ్యాయని, ఐకెపి సెంటర్ల కు రైతులు తమ పంటలను కూడా తీసుకువచ్చారని, పంటల కొనుగోలు ఎప్పుడు ప్రారంభిస్తారని, విడతల వారీగా, వాయిదాల పద్ధతిలో చెల్లిస్తున్న రైతు భరోసా ఎప్పటికల్లా పూర్తి చేస్తారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం రెండున్నర ఏళ్లుగా ఆర్టీసీ కార్మికుల సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. ఆర్టీసీ కార్మికులకి ఇచ్చిన హామీలను కూడా నిలబెట్టుకోలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండడంతోనే కార్మికులంతా రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చిందని, ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మ బలిదానం చేసుకుంటేగాని ప్రభుత్వానికి ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలనే సోయి రాలేదని ఘాటుగా విమర్శించారు. ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ది ఆత్మహత్య కాదని, ఇది ప్రభుత్వ హత్య అని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అలాగే హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయడానికి బిజెపి శ్రేణులు తగిన కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## జైపూర్ నుండి కవిత పార్టీకి భారీ మద్దతు



జైపూర్ , ఎప్రిల్ : 25 (మనం న్యూస్) :కల్వకుంట్ల కవిత నూతనంగా స్థాపించబోయే పార్టీకి మద్దతుగా శనివారం జైపూర్ మండలం నుండి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హైదరాబాద్ తరలివెళ్లారు. ఈ కార్యక్రమం వేముల సాయి కుమార్ ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహంగా సాగింది. వివిధ గ్రామాల నుండి ముఖ్య నాయకులు, కవిత అనుచరులను సమన్వయం చేస్తూ, ఆయన నేతృత్వంలో వాహనాల ద్వారా కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా సాయి కుమార్ మాట్లాడుతూ...కవిత నాయకత్వాన్ని బలపరచడానికి మండల శ్రేణులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని, నూతన పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇళ్లు కట్టకుంటే మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు రద్దే



జైపూర్ , ఏప్రిల్ : 25 (మనం న్యూస్) : జైపూర్ మండల పరిధిలోని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు తమ గృహ నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించి వేగవంతం చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే ఇళ్లు రద్దయ్యే అవకాశం ఉందని ఎంపీఓ శ్రీపతి బాపూరావు హెచ్చరించారు. శనివారం టేకుమట్ల, శెట్టిపల్లి, బెజ్జల గ్రామ పంచాయతీలను సందర్శించారు. అనంతరం మొబైల్ యాప్ ఇన్స్పెక్షన్‌లో భాగంగా గ్రామాల్లో శానిటేషన్ పనులను పర్యవేక్షించారు. ఉపాధి హామీ పథకం కింద యాక్టివ్ జాబ్ కార్డ్స్ కలిగిన కూలీలందరూ అధిక సంఖ్యలో పనులకు హాజరయ్యేలా చూడాలని, ఈ విషయంలో పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చొరవ చూపి కూలీలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ కాంక్ష తో పాటు పంచాయతీ కార్యదర్శులు శ్రావణి, ప్రతిభ రాణి, రమాదేవి , గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కవిత కొత్త పార్టీ ఆవిర్భావ సభకు బయలుదేరిన కార్యకర్తలు

గంగాధర, ఏప్రిల్ 25,( మనం న్యూస్ ): మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన సొంత రాజకీయ పార్టీ ఆవిర్భావ సభకు గంగాధర మండల వ్యాప్తంగా మ్యాక వినోద్ ఆధ్వర్యంలో ఆమె అనుచరులు, అభిమానులు, కార్యకర్తలు బయలుదేరారు. కవిత తన కొత్త పార్టీని ప్రకటించనున్న నేపథ్యంలో నూతన పార్టీ ఆవిర్భావానికి మద్దతుగా మండలంలోని వివిధ గ్రామాల నుండి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. సభకు తరలి వెళ్లిన వారిలో కొత్తపల్లి తిరుపతి, సుంకేపాక.రమేష్, బొడ్డు రాజేందర్, గంగధర మనోజ్, సుంకేపాక కిరణ్, శ్రీనివాస్ తిరుపతి, సంతోష్ రమేష్, నర్సయ్య, బ్రహ్మచారి, శశిధర్ తదితరులు ఉన్నారు.



## మంథని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా అపర్ణ మల్లాది



మంథని ఏప్రిల్25 (మనంన్యూస్) మంథని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా అపర్ణ మల్లాది బదిలీపై నియమకమైనారు. అపర్ణ మల్లాది రంగారెడ్డి జిల్లా మహేశ్వరం 17వ అదనపు మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జిగా విధులు నిర్వర్తించి మంథనికి బదిలీ పై వస్తున్నారు,గత సంవత్సర కాలంగా మంథని ప్రిన్సిపల్ సివిల్ జడ్జీ స్థానం ఖాళీగా వుంది.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర



మంథని ఏప్రిల్25 (మనం న్యూస్) ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని మంథని ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న అన్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని అధ్వర్యంలో మండలంలోని విలోచవరం గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ కొండ ప్రేమలత-రవీందర్ తోకలిసి మంథని ఏ ఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు.ఈ సందర్భంగా మంథని ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న మాట్లాడుతూ రైతులు అరుగాలం శ్రమించి పండించిన పంటను దళారులకు విక్రయించరాదని,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్,నాయకులు సాదుల శ్రీకాంత్, ఎరుకల ప్రవీణ్, పర్వవేణి మోహన్, కోరవేన రవి కుమార్, రైతులు,సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంథని డిపోలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

మంథని,ఏప్రిల్25 (మనం న్యూస్): టిజిఎస్ ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చినందుకు కృతజ్ఞతగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి శనివారం మంథని బస్సు డిపోలో ఆర్టీసీ కార్మికులు పాలాభిషేకం నిర్వహించారు. చర్చల్లో పాల్గొన్న మంత్రుల కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టిసి జేఏసీ చైర్మన్ కేకే రెడ్డి, వైస్ చైర్మన్ వెంగలదాసు ఐలయ్య, దండేసదానందం, మెకానిక్ కృష్ణ, రామ్మోహన్,పద్దిళ్ల శ్రీనివాస్ లతో పాటు ఇతర కార్మికులు పాల్గొన్నారు.



## ప్రజల దాహార్తి తీర్చడానికే చలివేంద్రం



బెల్లంపల్లి, ఏప్రిల్ 25, (మనం న్యూస్ ) : ప్రజల దాహార్తి తీర్చడానికే చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ అన్నారు. శనివారం బెల్లంపల్లి పట్టణంలోని కాల్ టెక్స్ ఫ్లైఓవర్ పై పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులంటే శాంతి భద్రతల పరిరక్షణ కోసం మాత్రమే పనిచేస్తారని, అదే వారి ప్రధమ ముఖ్య భూమిక అని అందరూ అనుకుంటారు, కానీ ప్రజల సంక్షేమం కూడా తమ భాధ్యత అని బెల్లంపల్లి పోలీసులు నిరూపించారని అన్నారు. వేసవి కాలాన్ని పురస్కరించుకొని ఎండ దెబ్బ నుండి ప్రజలను కాపాడాలనే సదుద్దేశంతో బెల్లంపల్లి కాల్ టెక్స్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి టీ జంక్షన్ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు మంచి కార్యక్రమం అన్నారు. వడదెబ్బ, డిహైడ్రేషన్ నుంచి ప్రయాణికులను రక్షించేందుకు ఈ చలివేంద్రం ముఖ్య భూమిక పోషిస్తుందన్నారు. దాహం తీర్చడం వల్ల ఎండ దెబ్బ ముప్పు నుంచి ప్రయాణికులు రక్షణ పొందుతారన్నారు. ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరడంతో నిప్పులు కురిపిస్తున్న ఎండ వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలు ఎండలో ప్రయాణించవద్దన్నారు. పిల్లలను సైతం ఎండలో తిరగనీయవద్దన్నారు. పిల్లలను జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. పిల్లలకు వాహనాలు ఇచ్చి ఎండలో తిరిగి అవకాశాన్ని నివారించాలన్నారు. రోడ్డు ప్రమాదాలతో పాటు వడదెబ్బలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజల కోసం చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల బెల్లంపల్లి పోలీసులను డీసీపీ భాస్కర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, బెల్లంపల్లి రూరల్ సీఐ హనోక్, టూ టౌన్ ఎస్ఐ కిరణ్ కుమార్, తాళ్ల గురజాల ఎస్సై రామకృష్ణ, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**-మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్**

**-మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ఎఫ్ సెట్ అధ్యయన సామగ్రి పంపిణీ**



## విద్యతోనే సమాజాభివృద్ధి

మంథని,ఏప్రిల్ 25 (మనం న్యూస్): విద్యతోనే సమాజాభివృద్ధి జరుగుతుందని మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ఇంటర్ లో ఎక్కువ మార్కులు సాధించి ఎఫ్ సెట్ కు సన్నద్ధం అవుతున్న విద్యార్థులకు అత్యుత్తమ ప్రతిభకనబరిచి ఉన్నత స్థాయి స్థానాలు సాధించేందుకు ఉపయుక్తమయ్యే నాణ్యమైన ఎఫ్ సెట్ అధ్యయన సామగ్రిని మంథని పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్,వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ కుడుదల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సెగ్గెం రాజేష్,విశ్రాంత ఉపాధ్యాయుడు దుద్దిళ్ల గణపతి ల చేతులు మీదుగా పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకునేందుకు ఆర్థిక స్థోమత అడ్డు కావద్దని మంత్రి శ్రీధర్ బాబు సంకల్పంచి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను అందించారన్నారు. క్రమశిక్షణతో కూడిన సిద్ధత,అందించిన అధ్యయన సామగ్రిని సమర్థవంతంగా వినియోగించడం, అలాగే భవిష్యత్ లక్ష్యాలపై ఏకాగ్రతతో ఉండడం విజయానికి కీలకమని ఆయన పేర్కొన్నారు.విద్యార్థులు కష్టపడి చదివిఆత్మవిశ్వాసంతో పరీక్షకు సిద్ధమయ్యి మంచి ర్యాంకులు తెచ్చుకోవాలన్నారు. విభిన్న సామాజిక, ఆర్థిక నేపథ్యాల నుండి వచ్చిన విద్యార్థుల విద్యాభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబు తన పూర్తి సహకారాన్ని అందిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలక సభ్యులు నూకల కమల్,మద్దికట్ల స్రవంతి,జంబోజు శ్రీమతి,మారుపాక నిహారిక,వేముల లక్ష్మి, యెల్లంకి వంశీధర్, నాయకులు పర్వవేణ మోహన్ యాదవ్, వంగల తిరుమలేష్, జంబోజు సమ్మయ్య, ఎరుకల రమేష్ బాబు, మారుపాక నటరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతంగా భారీ హిందూ సమ్మేళనం



**జైపూర్ , ఏప్రిల్ : 25 (మనం న్యూస్)** : జైపూర్ మండల కేంద్రంలోని స్థానిక మీడియా క్లబ్‌లో శనివారం హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. రేపు (ఏప్రిల్ 27న) శెట్టిపల్లి శ్రీ కోదండ రామాలయ వేదికగా నిర్వహించ తలపెట్టిన హిందూ సమ్మేళన కార్యక్రమానికి భక్తులందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమ్మేళనం స్థానిక గ్రామంతో పాటు రామరావుపేట, ఇందారం, టేకుమట్ల, ఎల్కంటి, నర్సింగాపూర్, మద్దులపల్లి, బెజ్జాల కుందారం గ్రామాల సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతుందని వివరించారు.రాజకీయ పార్టీలకు, కులాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని వారు కోరారు. ఈ సమావేశంలో హిందూ సమ్మేళన సమితి ప్రధాన కార్యదర్శి మంతెన ఉదయ్ కిరణ్, ఉపాధ్యక్షులు నామాల రాంచందర్, కాసిపేట మధు, కోశాధికారి ముక్త ప్రవీణ్, కార్యదర్శి పెద్దపల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జిజిహెచ్‌లో వైద్య సేవలు మెరుగుపరచాలి

**కంటి ఆపరేషన్లు తక్షణమే ప్రారంభించాలి**

**అవసరమైన యంత్రాలు సిద్ధంగా ఉంచాలి**

**డెంటల్ విభాగంలో ఓపీ సంఖ్య పెంచాలి**

**ల్యాబ్ పరీక్షలు త్వరగా ప్రారంభించాలి**

**గోదావరిఖని జనరల్ హాస్పిటల్‌లో పలు విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



గోదావరిఖని , ఏప్రిల్ 25 (మనం న్యూస్): గోదావరిఖని జనరల్ హాస్పిటల్‌లో వైద్య సేవలను మరింత మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం గోదావరిఖని జనరల్ హాస్పిటల్‌ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేసి, ఆసుపత్రి పనితీరుపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఆప్తమాలజీ (కంటి) విభాగంలో కంటి ఆపరేషన్లు తక్షణమే ప్రారంభించేందుకు అవసరమైన అన్ని యంత్రాలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. కంటి పరీక్షలను విస్తృతంగా నిర్వహించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.డెంటల్ విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్, ప్రస్తుతం సగటున 40 మంది మాత్రమే ఓపీకి వస్తున్నట్లు గమనించి, ఆ సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసరమైన యంత్రాలు సమీకరిస్తున్న నేపథ్యంలో సేవలను మరింత విస్తరించాలని సూచించారు. ల్యాబ్ విభాగంలో పరీక్షలు త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రి నిర్వహణను పూర్తిగా సక్రమపరచాలని ఆదేశించారు. అన్ని సాఫ్ట్‌వేర్‌లను అప్డేట్ చేసి, పరీక్షల ఫలితాలను ఆలస్యం లేకుండా ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృపాభాయ్, డాక్టర్ రాజు, ఆప్తమాలజిస్టు డాక్టర్ గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్తి విత్తనాల దందాపై ఉక్కుపాదం

**-మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్**




బెల్లంపల్లి, ఏప్రిల్ 25, (మనం న్యూస్ ) : నకిలీ పత్తి విత్తనాల దందాపై ఉక్కుపాదం మోపినట్టు డీసీపీ ఎగ్గడి భాస్కర్ తెలిపారు. నకిలీ పత్తి విత్తనాలు అమ్మినా, కొన్నా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శనివారం బెల్లంపల్లి బెల్లంపల్లిలోని శ్రేయస్ బంకెట్ హాల్లో వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ, రెవిన్యూ శాఖ, లైసెన్స్ కలిగిన విత్తన డీలర్లకు అనదికార, నకిలీ విత్తనాల నివారణపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతి లేని పత్తి విత్తనాలు అమ్మినా, కొన్నా, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, గ్రామాలల్లో కార్డ్ ఆన్ సర్చ్ చేసి విత్తన నిలువలను పట్టుకుంటామని, నకిలీ విత్తన దందా చేసే వారిని ఉపేక్షించమని, నకిలీ విత్తన దందా చేసేవారి వివరాలు అందించాలని కోరాను. అనుమతి లేని గ్లైసిల్ విత్తనాలు అమ్మడమే కాదు, కొనడం కూడా నేరమే అవుతుందని, అనవసరంగా రైతులు నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని హెచ్చరించారు. బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ మాట్లాడుతూ నకిలీ, గ్లైసీల్ పత్తి విత్తనాల కట్టడిలో లైసెన్స్ ఉన్న విత్తన డీలర్స్ పాత్ర కూడా కీలకం అని, వ్యవసాయాధికారులు, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది కలిసికట్టుగా నిఘా పెట్టి నకిలీ విత్తనాలను అరికట్టాలన్నారు. అదీకృత డీలర్స్ కూడా తమ వంతు సహకారం అందించాలని కోరారు. అనంతరం బెల్లంపల్లి అగ్రికల్చర్ ఏడి రాజానరేందర్ మాట్లాడుతూ లైసెన్స్ పొందిన డీలర్లు నకిలీ విత్తన దందాలో ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ భాగస్వాములు కావొద్దని, ఎవరైనా భాగస్వాములు అయితే లైసెన్స్ రద్దుచేసి క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. చెన్నూర్ ఏడిఏ బానోత్ ప్రసాద్ మట్కాడుతూ గడ్డి నివారణకు గ్లైఫోసేట్ మందు వాడుతున్నారని, అది క్యాన్సర్ కారకమని, రైతులు సులువుగా కలుపు నివారణకు అలవాటు పడి, నేల ఆరోగ్యం పాడుచేస్తూ, రైతు ఆరోగ్యం పాడు చేసుకుంటూ, పర్యావరణానికి హాని చేస్తున్నారని, గ్లైపోసెట్, పారాక్వాట్ మందులను రైతులు వాడొద్దని కోరారు. బెల్లంపల్లి వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాన్ని, నకిలీ విత్తనాన్ని ఎలా గుర్తించాలో, నకిలీ విత్తనాలు అమ్మితే ఎలాంటి చట్టపరమైన శిక్షలు పడతాయో వివరించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గంలోని ఏఓలు, ఏఈఓలు, విత్తన డీలర్లు, మందమర్రి ఏడిఏ, ఏఓ, ఏఈఓలు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన సింగరేణి డైరెక్టర్

బెల్లంపల్లి, ఏప్రిల్ 25,(మనం న్యూస్) బీ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీమతి కె హరిత గారిని కె వెంకటేశ్వర్లు ( డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) బెల్లంపల్లి ఏరియా జిఎం ఎం విజయభాస్కర రెడ్డి గారితో కలిసి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గోలేటి ఓసి ఆవశ్యకతను వివరించారు. ప్రస్తుతం ఒక్క ఖైరిగుర ఉపరితల గని నుండి మాత్రమే బొగ్గు ఉత్పత్తి జరుగుతుందన్నారు. బెల్లంపల్లి ఏరియాలో ప్రతిపాధిత గనులు, ప్రారంభం కానున్న గనుల వివరాలను కలెక్టర్ గారికి వివరించారు. మహావీర్ ఖని ఓసి త్వరిత అనుమతుల కోసం సి ఎ ( పరిహార అటవీకరణ) భూమిని సింగరేణికి కేటాయించాలని అన్నారు. గౌరవ సూచకంగా మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ జిఎం క్వాలిటీ వీరభద్రం,ఎస్టేట్ అధికారి సాగర్ , బీపీఏ ఓ సి పి మేనేజర్ మహేష్ పాల్గొన్నారు.



# బెల్లంపల్లి ఏరియాలో డైరెక్టర్ పర్యటన

**- వంద శాతం ఉత్పత్తి సాధించినందుకు అభినందనలు**




బెల్లంపల్లి, ఏప్రిల్ 25,(మనం న్యూస్) : సింగరేణి వ్యాప్తంగా బెల్లంపల్లి, సత్తుపల్లి ఏరియాలు మాత్రమే గత వార్షిక సంవత్సరంలో వంద శాతం ఉత్పత్తి సాధించాయని కె వెంకటేశ్వర్లు ( డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) అన్నారు. శనివారం ఆయన బెల్లంపల్లి ఏరియా జిఎం ఎం విజయ భాస్కర రెడ్డి తో కలిసి బెల్లంపల్లి ఏరియా లో విస్తృతంగా పర్యటించారు. బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రిలో ఆధునీకరించిన ల్యాబ్ ,అవుట్ పేషంట్ గైనిక్, జనరల్ , ఆర్థో బ్లాక్ లను ప్రారంభించారు. ఖైరిగుర ఉపరితల గని విస్తరణ పనులను పర్యవేక్షించారు. వ్యూపాయింట్ నుండి ఓసి పనిస్థలాలను పరిశీలించి. నడుస్తున్న వార్షిక సంవత్సరంలో కూడా గత ఏడాది మాదిరి 100 శాతం ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలని పేర్కొన్నారు. అనంతరం ఓసి ఆవరణలో నిర్మించిన 60 టన్నుల డంపర్ మరమ్మతుల షెడ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గోలేటి ఏఐటియుసి బ్రాంచి కార్యదర్శి ఎస్ తిరుపతి, బెల్లంపల్లి ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి దాగం మల్లేష్, బెల్లంపల్లి రీజియన్ జిఎం క్వాలిటీ వీరభద్రం, సీఎంఓ ఏఐ ఏరియా అధ్యక్షులు మరియు ప్రాజెక్ట్ అధికారి మచ్చగిరి నరేందర్, ఏరియా ఇంజినీర్ జి కృష్ణ మూర్తి, , ఇంచార్జి ఎస్ ఓ టు జి ఎం ఎన్ ఉమాకాంత్, డివై సీఎమ్ఓ పాండురంగా చారి, డీజీఎం సివిల్ ఎస్.కె మదీనా భాషా, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరన్న, మేనేజర్ శంకర్, పర్సనల్ హెచ్ ఓ డి ఎస్ వి రాజేశ్వర్ రావు, ఏరియా ఆసుపత్రి పిట్ కార్యదర్శి శ్రీధర్,ఖైరిగుర ఓసి పిట్ కార్యదర్శి శ్రీనివాస్,అన్నివిభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు




గోదావరిఖని, ఏప్రిల్ 25 (మనం న్యూస్): ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు రామగుండం ట్రాఫిక్ సిఐ బి రాజేశ్వరరావు. ఈ మేరకు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లక్ష్మీ నగర్ ఏరియాలోని షాపుల యజమానులు, ప్రజలకు ఎస్ఐ హరిశేఖర్ తో కలిసి అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... ట్రాఫిక్ నిబంధన పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. షాపులకు వచ్చే ప్రజలకు షాపుల యజమానులు వాహనాల పార్కింగ్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై షాపులకు సంబంధించిన ఎటువంటి వస్తువులు, సామాన్లు ఉంచరాదని అన్నారు.వాహనదారులు హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ల వాడకం వంటి నియమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించామని, వాహనాలకు సంబంధించిన అన్ని దృవపత్రాలు కలిగి ఉండాలని, ఈ నియమాలను పాటించకపోవడం వల్ల కలిగే పరిణామాలను వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జి హరి శేఖర్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సమ్మె విరమణ శుభ పరిణామం

**- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి**




చిగురుమామిడి ఏప్రిల్ 25 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులు వారి డిమాండ్ల సాధన కోసం రెండు రోజులుగా చేస్తున్న సమ్మెను విరమించుకున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించటం అలాగే రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసీ కార్మికుల ఉద్యోగ సంఘాల మధ్య జరిగిన చర్చలు విజయవంతం కావడంతో శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హుస్నాబాద్ మార్కెట్ యార్డ్ చైర్మన్,తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేయడం శుభ పరిమాణం అని అన్నారు, బి,ఆర్,ఎస్, బిజెపి ,ఎన్ని కుట్రలు చేసినా చివరకు ప్రభుత్వం కార్మికుల సమిష్టిబలంతో వివాదాన్ని దాటామని అన్నారు,ఆర్టీసీ కార్మికులకు 11 % పి ఆర్ సి ని పెంచినందుకు కాంగ్రెస్ శ్రేణులు స్వీట్లు పంచి,ఘనంగా సంబరాలు చేసుకున్నారు, అలాగేమాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలలో ప్రజల కోసం సంక్షేమ పథకాలను ఒక్కటి ఒక్కటిగా అమలుపరుస్తూ ప్రజలకు అందిస్తుందని పేర్కొన్నారు ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మె రెండు రోజుల వ్యవధిలోని కార్మిక సంఘాల నాయకులతో కలిసి 31 డిమాండ్లలో 28 డిమాండ్లను పరిష్కరించుటకు ప్రభుత్వం ఆర్టీసీ జేఏసీ నేతలతో సుదీర్ఘంగా చర్చించి 11 శాతం పి ఆర్ సి తో పాటు వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిందని పేర్కొన్నారు గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో నెలకు పైగా ఆర్టిసి కార్మికుల సమ్మె చేస్తే స్పందించకపోగా 36 మంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందని చెప్పారు ,ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ , క్షణికా ఆవేశంతో ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరారు ,ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శులు సాంబారు బాబు, బడుకోలు దేవేందర్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు చిటుమల్ల రవీందర్, ఆలయ కమిటీ డైరెక్టర్ పూల లచ్చిరెడ్డి, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ జిల్లెల్ల రమేష్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గట్టు ప్రశాంత్, మిట్టపల్లి ఆదర్శ్, సీనియర్ నాయకులు గజ్జల రాములు, దోమ శ్రీనివాస్ రెడ్డి, పోటు మల్లారెడ్డి, ముల్కనూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పూదరి వేణు, సుందరగిరి గ్రామ శాఖ అధ్యక్షులు ఎనగందుల లక్ష్మణ్, బెజ్జంకి అంజయ్య, శివాంజనేయులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# ప్రెస్‌క్లబ్ క్యాతనపల్లి నూతన కమిటీ ఎన్నిక




రామకృష్ణాపూర్, ఏప్రిల్ 25, (మనం న్యూస్ ) : ప్రెస్ క్లబ్ క్యాతనపల్లి నూతన కార్యవర్గాన్ని శనివారం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు పిలుమాల్ల గట్టయ్య (మెట్రో ఈవినింగ్), ప్రధాన కార్యదర్శి మారపల్లి వేణుగోపాల్ రెడ్డి (ఆంధ్రప్రభ), కోశాధికారి అరేల్లి గోపికృష్ణ (మన సమాజం), లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ముఖ్య సలహాదారుగా ఈదునూరి సారంగారావు ( జనం సాక్షి), గౌరవాధ్యక్షులు ఆరంధ స్వామి ( సిటీ కేబుల్), వెంగళదాస్ సంతోష్ (మనం), తాంద్ర సతీష్ (ఆంధ్రజ్యోతి), వర్కింగ్ ప్రెసిడెంట్ కలువల శ్రీనివాస్( జర్నలిస్ట్ ), ఉపాధ్యక్షులు గంగారపు గౌతమ్ కుమార్ (ప్రజా పక్షం), పిడి రాజేంద్ర ప్రసాద్ (తెలంగాణ గళం), కొండ శ్రీనివాస్ (మన తెలంగాణ), బండ అమర్నాథ్ రెడ్డి (వుదయం), పురుషోత్తం గంగులు (ప్రజా దర్బార్), ప్రచార కార్యదర్శిగా నాంపల్లి గట్టయ్య (నేటిదాత్రి), సహాయ కార్యదర్శులుగా నెల్లూరి శ్రీనాథ్ ( సూర్య), నాసబత్తుల ప్రవీణ్ (నవ తెలంగాణ), దాసరి స్వామి (ప్రత్యక్ష సాక్షి) , ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కొమ్ము సదానందం( విజయ భారతీ), దుర్గం వెంకట స్వామి( టుడేస్ న్యూస్),మోరె రవీందర్(టీ మీడియా) లు ఎన్నికయ్యారు. అనంతరం నూతన అధ్యక్షులు గట్టయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయడంతో పాటు, ఇళ్ల స్థలాలు, ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మిస్తానని సభ్యులకు హామీ ఇచ్చారు. ప్రెస్ క్లబ్ క్యాతనపల్లిని ఆదర్శ ప్రెస్ క్లబ్ గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. నూతన కమిటీని సభ్యులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు..

# డీటీఎఫ్ విద్యా సదస్సును విజయవంతం చేయండి




జమ్మికుంట, ఏప్రిల్ 25 (మనం న్యూస్): ఉమ్మడి కరీంనగర్ జిల్లా డీటీఎఫ్ శాఖలు సంయుక్తంగా ఈ నెల 28న కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న విద్యా సదస్సును విజయవంతం చేయాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు ఆవాల నరహరి ఉపాధ్యాయులు, విద్యాభిమానులు, ప్రజాసంఘాల నాయకులను కోరారు. జమ్మికుంట మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యా సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరహరి మాట్లాడుతూ... ప్రస్తుత కాలంలో విద్యా రంగం అనేక మార్పులు, సవాళ్లను ఎదుర్కొంటోందని, ప్రభుత్వ విధానాలు, ప్రైవేటీకరణ ప్రభావం, నాణ్యమైన విద్య అందుబాటు వంటి కీలక అంశాలపై సమగ్ర చర్చ అవసరమని తెలిపారు. డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో "తెలంగాణ విద్యా రంగం -- వర్తమానం, భవిష్యత్తు, సవాళ్లు" అనే ప్రధాన అంశంపై ఈ విద్యా సదస్సు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థలో జరుగుతున్న మార్పులు, విద్యార్థుల భవిష్యత్తుపై వాటి ప్రభావం, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, ఉపాధ్యాయుల పాత్ర వంటి అంశాలపై ఈ సదస్సులో విస్తృత చర్చ జరుగుతుందని అన్నారు. ఈ సదస్సుకు వీక్షణం పత్రిక సంపాదకులు ఎన్. వేణుగోపాల్ ముఖ్య వక్తగా హాజరై ప్రస్తుత విద్యా పరిస్థితులపై విశ్లేషణాత్మకంగా మాట్లాడనున్నారని తెలిపారు. ఆయన ప్రసంగం ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, విద్యా రంగంపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయులు, విద్యాభిమానులు, విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ విద్యా సదస్సును విజయవంతం చేయాలని, ప్రస్తుత విద్యా పరిస్థితులపై లోతైన అవగాహన పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి హేమలత , డీటీఎఫ్ మండల అధ్యక్షులు బి. వేణుగోపాల్, హరీష్ కుమార్, అనూష, పద్మ , బలరాం, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భూ కబ్జాలపై చర్యలు తీసుకోండి




బెల్లంపల్లి, ఏప్రిల్ 25, (మనం న్యూస్ ) : భూ కబ్జాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం బెల్లంపల్లి మండలం కన్నాల మాజీ సర్పంచ్ జిల్లపల్లి స్వరూప వెంకటస్వామి తహసీల్దార్ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కన్నాల గ్రామపంచాయతిలో 2019 సంవత్సరం నుండి 2024 సంవత్సరం వరకు తాను సర్పంచ్ గా సేవలు అందించానని, కన్నాల గ్రామ పంచాయతిలో ప్రభుత్వ భూమి 60 సర్వేనెంబర్ లో సుమారు 50 ఏకరముల భూమి, సింగరేణి ఆధ్వర్యంలో 68 డీప్ మైన్ అధ్వర్యంలో సుమారు 10 ఎకరములు భూమి ఉండేదని అన్నారు. కాని ఇప్పుడు ఇట్టి 60 సర్వేనెంబర్లో కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జాదారులు ఆక్రమించుకుని ప్లాట్లుగా విభజించి లక్షల రూపాయలకి ప్లాట్ల చొప్పున అమాయక ప్రజలకి విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఇట్టి విషయంలో గతంలో జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా ఆయన వచ్చి అక్రమార్కులు వేసిన బోరును సీజ్ చేయించారని, అక్రమ కట్టడాలను కూల్చి వేయించారని తెలిపారు. ప్రస్తుతం ఇదే ప్రభుత్వ భూమిలో విచ్చలవిడిగా ఇండ్ల నిర్మాణం చేస్తున్నారని, ప్రస్తుతం 68 డీప్ సింగరేణి భూమిలో కూడా రెడిమేడ్ కాంపౌండ్ ఏర్పాటు చేసినప్పటి రెవెన్యూ అధికారులు కబ్జాదారులపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రస్తుతం తాను ఇచ్చిన పిర్యాదును స్వీకరించి అక్రమ కట్టడాలను కూల్చి వేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. వారం రోజుల్లో చర్యలు తీసుకోనట్లయితే, కన్నాల గ్రామ ప్రజలను వెంట తీసుకుని జిల్లా కలెక్టర్ కార్యలయం, సీసీఎల్ఏ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.

# షార్ట్ సర్క్యూట్‌తో మైలారం గ్రామంలో భారీ అగ్ని ప్రమాదం





నెన్నెల, ఏప్రిల్ 25 (మనం న్యూస్):మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం మైలారం గ్రామంలో శనివారం అర్ధరాత్రి చోటుచేసుకున్న అగ్ని ప్రమాదం స్థానికంగా కలకలం రేపింది. గ్రామానికి చెందిన కాసం లచ్చన్న, భాస్కర్, రామన్నల ఉమ్మడి కుటుంబ నివాసంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు వేగంగా వ్యాపించడంతో ఇల్లు పూర్తిగా అగ్నికి ఆహుతై నేలమట్టమైంది. ఈ ఘటనలో సుమారు రూ. 20 లక్షలకు పైగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు. ఇంట్లో నిల్వ ఉంచిన ధాన్యం బస్తాలు, విలువైన ఫర్నీచర్, ఎలక్ట్రానిక్ సామగ్రి అన్నీ మంటల్లో కాలి బూడిదయ్యాయి. అదృష్టవశాత్తూ ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. సమాచారం అందుకున్న వెంటనే మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సులోచన ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించి పంచనామా నిర్వహించారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపించి బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ ఘటనపై గ్రామ సర్పంచ్ సుమలత ప్రేమ్ సాగర్, ఉప సర్పంచ్ హరీష్, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, రాజన్న తదితరులు స్పందించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితులను ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# వరి, మొక్కజొన్న పంటలను వెంటనే కొనుగోలు చేయాలి

దండేపల్లి ఏప్రిల్ 25 (మనం న్యూస్) : ఆరుగాలం కష్టపడి పండించే పంటను అమ్ముకోవడానికి రైతు నానా కష్టాలు పడాల్సి వస్తుందని ప్రభుత్వం అసమర్ధత వల్ల ధాన్యం కోసి సుమారు పది రోజులుగా వస్తున్న ఇంకా కళ్ళల్లోనే ఉండిపోయాయని అన్నారు. శనివారం మండల కేంద్రంలోని వరి కల్లాలలోని ధాన్యాన్ని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వారి మొక్కజొన్న పంటలను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వాతావరణంలో మార్పులను దృష్టిలో పెట్టుకొని అధికారులు స్పందించి వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి తరలించాలని అన్నారు. లేదంటే రైతు నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు తరుగు పేరిట కోతలు పెడితే సహించేది లేదని రైతులతో కలిసి నిరసనలు చేపడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులను పూర్తిగా గాలికి వదిలేసిందని రైతు సంక్షేమం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ రైతులకు పూర్తిగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు చుంచు శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ వసతి అనిల్ కుమార్, నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

**- జిల్లా కలెక్టర్ కుమార దీపక్ హెచ్చరిక**



మందమర్రి, ఏప్రిల్ 25 :(మనం న్యూస్) పారిశుద్ధ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని మునిసిపల్ సిబ్బందిని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హెచ్చరించారు. 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలోని ఊరు మందమర్రి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గ్రామ ప్రజలు మునిసిపల్ సిబ్బంది నిర్లక్ష్యంపై చేసిన ఫిర్యాదుల కు స్పందించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పై విధంగా స్పందించారు. కార్యక్రమానికి సంబంధించి గోడ ప్రతులను ఆవిష్కరించిన అనంతరం అయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు సిబ్బంది తమ విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని అయన అన్నారు. అనంతరం గ్రామంలోని వీధుల్లో పర్యటించిన కలెక్టర్ మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. తమ ఇంటి పరిసరాల శుభ్రంగా ఉంచుకోవాలని వర్ష కాలంలో మురుగు కాలువలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. దోమల అభివృద్ధిని అరికట్టేందుకు బ్లీచింగ్ పిచికారి, ఆయిల్ బాల్స్ ఫ్రీ కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలని డ్రై డే కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రజలను ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వ్యాధుల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామపంచాయతీ మున్సిపాలిటీలలో ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలని ఆయన అన్నారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాలలో ప్రభావిత ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని, మలేరియా పరీక్ష కొరకు ఆరోగ్య కార్యకర్తల దగ్గర ఉచిత రక్త పరీక్ష కీట్ల ద్వారా చర్యలు చేపట్టాలని ఉచిత మందల సరఫరా చేయాలని అన్నారు. పరిశుభ్రత పాటించడం వల్ల సీజనల్ వ్యాధుల నుంచి తమను, చుట్టుపక్కల వారిని రక్షించుకోవచ్చని సూచించారు. వేసవిలో ఉష్ణోగ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు సమయపాలన పాటిస్తూ తగు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని, వడదెబ్బకు గురికాకుండా ఉండాలని అయన కోరారు. అనంతరం కీటక జనిత వ్యాధుల నియంత్రణ కొరకు పనిచేసిన ఉత్తమ సేవలు అందించిన వైద్యులు, వైద్య సిబ్బందికి జ్ఞాపికలు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సుధాకర్ నాయక్, డాక్టర్ ప్రసాద్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సిహెచ్‌ఓలు కాకిరాల వెంకటేశ్వర్లు, నాందేవ్, అల్లాడి శ్రీనివాస్ వైద్యాధికారులు వైద్యులు ఆరోగ్య ఆశా కార్యకర్తలు సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.



# గ్రామ పాలన సజావుగా సాగాలి

దండేపల్లి ఏప్రిల్ 25 (మనం న్యూస్) : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య మండలంలో శనివారం పర్యటించారు. మండలంలోని ధర్మరావుపేట చెల్క గూడ గ్రామ పంచాయతీలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామాలలో కొనసాగుతున్న పారిశుద్ధ పనులు, నర్సరీ నిర్మాణంలో ఉన్న ఇంద్రమ్మ ఇల్లు మరియు చేత్త వేరు చేసే కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. పీఎం జాయ్ పథకం కింద గ్రామాలలో ప్రసాదించిన సిసి డ్రైనేజీలు, కల్వర్టులు, తాగునీటి పైప్లైన్లు వంటి అభివృద్ధి పనుల కోసం కేటాయించిన స్థలాలను ఆయన పరిశీలించారు. అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడారు. గ్రామంలో పరిశుద్ధ వడ్ల కొనుగోలు మంచినీటి సరఫరా, కొత్త పింఛన్లు, రేషన్ బియ్యం, మురికి కాలువల నిర్మాణం వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తమకు ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని సూచించారు. అధికారులు అందుబాటులో ఉండి ప్రజా సేవ చేయాలని సూచించారు. ఆయన వెంట లక్షటిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్చంద్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, మండల ప్రత్యేక అధికారి దుర్గాప్రసాద్, డిఎల్ పిఓ ధర్మారాణి, ఎంపీడీవో జేఆర్ ప్రసాద్, ఎంపిఓ ప్రసాద్ స్థానిక సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఏపీవో దుర్గా దాస్, టిఏ అరవింద్, ఆయా శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో అంగరంగ వైభవంగా హిందూ ధర్మ సమ్మేళనం




జమ్మికుంట, ఏప్రిల్ 25 (మనం న్యూస్): జమ్మికుంట పట్టణంలో శనివారం సాయంత్రం హిందూ ధర్మ సమ్మేళనం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆర్ఎస్ఎస్ కరీంనగర్ బౌద్ధ ప్రముఖ సామల కిరణ్ లు మాట్లాడుతూ... భారతదేశంలోని ఏకైక ధర్మం హిందూ ధర్మమని ఆ ధర్మానికి కాపాడాడు కోసం కృషి చేస్తున్న ఆర్ఎస్ఎస్ కు మనం ఎంతో రుణపడి ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం అధ్యక్షులు పాకాల రవీందర్ రెడ్డి, కరీంనగర్ విభాగ్ భౌతిక్ ప్రముఖు సామల కిరణ్ జి , సామాజిక సమరసిక వివేకానంద కేంద్ర కార్యకర్త గుండా సుధా శ్రీ, దావులూరు మురళికి, గందె రఘు, యమసాని సురేష్, దాసరి రవీందర్, సందిరి సారంగపాణి, ఎక్కడి రగోతం రెడ్డి, ఆవాల రాజారెడ్డి, హిందూ బంధువులు పాల్గొన్నారు.

## శాతవాహన ఆచార్యునికి పేటెంట్




కరీంనగర్ రూరల్ 25(మనం న్యూస్)..శాతవాహన విశ్వవిద్యాలయంలోని ఉర్దూ విభాగంలో పనిచేస్తున్న డాక్టర్ నజీముద్దీన్ మునవర్ కెనడా ప్రభుత్వ పేటెంట్ ను " చక్ బస్త కవిత్వంలో వాక్ స్వాతంత్రం, ఐక్యత, దేశభక్తి పట్ల ప్రేమ" అనే శీర్షిక పై పొందారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో మౌలిక వసతులతో పాటు విద్యా ప్రమాణాలు పెరుగుతున్నాయని దానికి నిదర్శనమే ఈ పేటెంట్ అని తెలియజేసారు.డాక్టర్ నజీముద్దీన్ మున్వర్ ఉర్దూలో 21 సంవత్సరాలకు పైగా బోధనా అనుభవంతో ప్రస్తుతం శాతవాహన ఉర్దూ విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తు ఉర్దూ భాషా చరిత్ర, సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్, మౌలానా అబుల్ కలాం ఆజాద్ల మేధో సాహిత్య కృషి అనే పుస్తకాలకు సంపాదకత్వం చేసారు. తన బోధనా బాధ్యతలతో పాటు, డాక్టర్ మున్వర్ ఉర్దూ విభాగాధిపతి, బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్తో సహా స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ, చీఫ్ వార్డెన్ గా కొనసాగుతున్నారు. డాక్టర్ మున్వర్ పరిశోధన, సాహిత్యానికి విశేషమైన కృషి చేస్తూ 25 పరిశోధన వ్యాసాలు, 15 పుస్తక అధ్యాయాలు, 3 పుస్తకాలతో పాటు వ్యాసాల అనువాదాలు కూడా చేస్తున్నారు. ఆధునిక భాషా విద్య పట్ల ఆయన దృక్పథాన్ని ప్రతిబింబిస్తూ, భాషా అభ్యసన పరికరం కోసం యునైటెడ్ కింగ్డమ్ నుండి ఒక అంతర్జాతీయ పేటెంట్ను పొందారు. ఆయన అనేక సదస్సులలో పాల్గొని, సెమినర్లు కూడా నిర్వహించి ముగ్గురు పీహెచ్డీ పరిశోధకులకు విజయవంతంగా మార్గదర్శకత్వం వహిస్తున్నారు. విశేష కృషికి ప్రభుత్వ సంస్థల నుండి జీవిత సాఫల్య పురస్కారం, ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు.

## నాగునూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉద్రిక్తత

సారంగాపూర్, ఏప్రిల్ 25,(మనం న్యూస్ ): జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నాగునూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం (24-04-2026) జరిగిన పంచాయతీ రాజ్ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. గ్రామ సర్పంచ్ శ్రీమతి దామెర రుశేంద్ర అధ్యక్షతన, ఉప సర్పంచ్ అరికిల్ల ప్రశాంత్ మరియు గ్రామ ప్రజల సమక్షంలో గ్రామ సభ నిర్వహిస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ అరిఫుద్దీన్ గ్రామ సభ తీర్మానాలను మినిట్స్ రిజిస్టర్లో నమోదు చేస్తుండగా, గ్రామానికి చెందిన శ్రీమతి రేగుంట గంగు వచ్చి కార్యక్రమాన్ని అడ్డుకున్నారని తెలిపారు. తన ఇంటి నిర్మాణానికి సంబంధించిన గ్రౌండింగ్ ఫోటో తీయాలని డిమాండ్ చేస్తూ, దుర్భాషలాడి విధులను నిర్వర్తించకుండా ఆటంకం కలిగించినట్లు ఆరోపించారు. ఇదిలా ఉండగా, సంబంధిత భూమిపై గతంలోనే వివాదం నెలకొన్నట్లు సమాచారం. సర్వే నంబర్ 101/అ భూమిపై కొందరు వ్యక్తులు కొనుగోలు చేసినట్లు తెలియజేస్తూ, సర్వే పూర్తయ్యే వరకు నిర్మాణాలు నిలిపివేయాలని గ్రామపంచాయతీకి వినతి పత్రం సమర్పించారు. ఈ నేపథ్యంలో 10-04-2026న



ఎంపీడీవో సారంగాపూర్ విచారణ జరిపి, సెట్బ్యాక్ పాటిస్తూ నిర్మాణం చేపట్టాలని సూచించినట్లు తెలిసింది. అయితే, సంబంధిత పత్రాలు చూపకుండా నిర్మాణం చేపడుతూ, గ్రౌండింగ్ కోసం రూ.50,000 డిమాండ్ చేశారని, గిఫ్ట్ డీడ్ కోసం రూ.30,000 తీసుకున్నారని తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ, బలవంతంగా డబ్బులు తీసుకోవాలని ఒత్తిడి తెచ్చారని కార్యదర్శి ఆరోపించారు. ఈ ఘటనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సారంగాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

## వెన్కేపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ ముగింపు

సైదాపూర్ ఏప్రిల్ 25(మనం న్యూస్) : సైదాపూర్ మండలం వెన్కేపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐసిడిఎస్ సీడీపీవో ఎం. సుగుణ మాట్లాడుతూ, ప్రీ-స్కూల్ మేళ, గర్భిణి స్త్రీల కోసం శ్రీమంతం కార్యక్రమాలు ఎంతో వైభవంగా నిర్వహించామని తెలిపారు. అలాగే ఆరు నెలలు నిండిన శిశువులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడంతో పాటు, చిన్నారుల కోసం గ్రాడ్యుయేషన్ డేను కూడా విజయవంతంగా జరిపినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ హిమ వర్షా,




అంగన్వాడీ టీచర్ల కృషిని సీడీపీవో అభినందించారు. సూపర్వైజర్ హిమ వర్షా మాట్లాడుతూ, గర్భిణి స్త్రీలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఆకుకూరలు, గుడ్లు, చేపలు, మాంసం వంటి పోషకాహారం ఆరోగ్యానికి ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి కుటుంబం ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలని, చిన్నారుల ఎదుగుదలకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెన్కేపల్లి సర్పంచ్ మునిపాల సునీత, అంగన్వాడి టీచర్లు, గర్భిణీ స్త్రీలు చిన్నారి పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యమే సంస్థ పరమావధి




మందమర్రి, ఏప్రిల్ 25 :(మనం న్యూస్ ) : సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, ప్రజల ఆరోగ్యమే సంస్థ పరమావధిగా సింగరేణి యజమాన్యం పనిచేస్తుందాన్ని డైరెక్టర్ సతీమణి విజయలక్ష్మి వెంకటేశ్వర్లు అన్నారు.మందమర్రి ఏరియాలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో 12 లక్షల అంచనా వ్యయంతో సింగరేణి యాజమాన్యం నిర్మించిన వాకింగ్ ట్రాక్ ప్రారంభోత్సవానికి డైరెక్టర్ సతీమణి విజయలక్ష్మి వెంకటేశ్వర్లు, సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు శ్రీమతి ఎన్ శ్రీవాణి రాధాకృష్ణ తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పట్టణ ప్రజలు మహిళలు మరియు వృద్ధులు ఈ వాకింగ్ ట్రాక్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో నడక సాగించేందుకు సింగరేణి యాజమాన్యం ఈ సౌకర్యాన్ని కల్పించిందని పేర్కొన్నారు. మందమరి ఏరియా జనరల్ మేనేజర్ నేను రాధాకృష్ణ మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు మరియు స్థానిక ప్రజల ఆరోగ్య సంరక్షణపై యజమాన్య ప్రత్యేక దృష్టి సాధిస్తుందన్నారు.రోజువారి వ్యాయామం నడక ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు శరీరకద్రత్వం లభిస్తుందని ప్రజలందరూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం, జివిల్ ప్రసాద్, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, డిజిఎం సిహెచ్ అశోక్, సూపరిండెంట్ ఇంజనీర్ ఎస్. శ్రీధర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ మరియు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమ్మెవిరమణ

సైదాపూర్ ఏప్రిల్ 25 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులు వారి డిమాండ్ల సాధన కోసం రెండు రోజులుగా చేస్తున్న సమ్మెను విరమించుకున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించటం అలాగే రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసీ కార్మికుల ఉద్యోగ సంఘాల మధ్య జరిగిన చర్చలు విజయవంతం కావడంతో శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏ ఏం సి చేర్మెన్ దొంత సుధాకర్ ఆధ్వర్యంలో నూతనంగా బస్టాండ్ ఆవరణలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ప్రభుత్వం కార్మికుల సమిష్టిబలంతో వివాదాన్ని దాటామని ఆర్టీసీ కార్మికులకు 11 % పి ఆర్ సి ని పెంచినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ కు కార్మికుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం కాంగ్రెస్ శ్రేణులు స్వీట్లు పంచి,ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మునిగంటి స్వప్న- సంతోష్, మునిపాల సునీత- రవి బాసరాజు రజిత - శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టి పి సి సి జిల్లా కార్యదర్శి బదావత్ బిక్షపతి నాయక్, గుండారపు శ్రీనివాస్,గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లపల్లి యాదగిరి, ఉప సర్పంచ్ గోపగోని నవీన్, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల సాయికుమార్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన ప్రధాన కార్యదర్శి బోనగిరి అనిల్ , యూత్ కాంగ్రెస్ నాయకులు మాడెపు రాహుల్,మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో.ఆర్డినేటర్ మేదరి శ్రీరాఘున్,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## చెరువు కట్టపై పిచ్చి మొక్కల తొలగింపు



జైపూర్ , ఏప్రిల్ : 25 (మనం న్యూస్) : జైపూర్ మండలం నర్వ గ్రామ పంచాయతీ చెరువు కట్టపై పెరిగిన పిచ్చి మొక్కలను శనివారం నాయకులు, గ్రామస్తులు కలిసి తొలగించారు. కట్టపై పొదలు దట్టంగా పెరగడంతో పోచమ్మ ఆలయానికి వెళ్లే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని గుర్తించి, సర్పంచ్ ఆగిడి స్రవంతి ఆదేశాల మేరకు ఈ పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. నాయకులంతా దగ్గరుండి జెసిబి సాయంతో పిచ్చి మొక్కలను తొలగించి దారిని సుగమం చేశారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక చొరవతో దారిని శుభ్రం చేయించిన నాయకులను గ్రామస్తులు ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆగడి లింగన్న, ఉప సర్పంచ్ రామగిరి వెంకటేష్, వార్డు మెంబర్లు, గ్రామ నాయకులు గోమాస వెంకటేష్, మన్నెకాకి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సంరక్షణపై ఉద్యోగులకు అవగాహన



రామగిరి, ఏప్రిల్ 25 (మనం న్యూస్): ఆర్జీ-3 ఏరియాలోని ఓసిపి-2 ఉపరితల గని నందు శనివారం వైద్య-ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో ఆరోగ్య సంరక్షణ, వేసవి కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల పై ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ వేసవికాలంలో ఉద్యోగులు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ప్రధానంగా ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉన్నందున ఆహారపు అలవాట్ల లో మార్పు రావాలన్నారు. మాంసాహారం, మద్యపానం, ధూమపానం జోలికి వెళ్లకపోవడం మంచిదని వారు అన్నారు. అంతేకాకుండా ఆరోగ్యం కోసం పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఇంచార్జ్ మేనేజర్ సంపత్ కుమార్, పిట్ సెక్రెటరీలు సురేష్, రామిండ్ల మనోహర్, భద్రత అధికారి ఆసీఫ్ యాసిన్, సంక్షేమ అధికారులు ప్రీతి, కళ్యాణ్, తో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయాలని బిజెపి నాయకుల వినతి

దండేపల్లి ఏప్రిల్ 25 (మనం న్యూస్) : రైతు కష్టపడి పండించుకున్న పంటను అకాల వర్షాలకు అర్పణ చేయకుండా ధాన్యం కొనుగోలులో జాప్యం లేకుండా వెంటనే కొనుగోలు చేసి తరలించాలని బిజెపి కిసాన్ మోర్చా నాయకులు తహసిల్దార్ ఆఫీస్ లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిషన్ మోర్చా జిల్లా నాయకులు భూపతి రాజయ్య మాట్లాడారు. యాసంగి వరి కోతలు మొదలై ఇరవై రోజులు దాటిన ధాన్యం ఇంకా కళ్ళలోనే కొనుగోలు కోసం ఎదురుచూస్తుందని అన్నారు. వరి కుప్పలు ఆరబెట్టుకుని కొనుగోలు కోసం రైతులు కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారని అన్నారు. అకాల వర్షాలతో రైతు నష్టపోయే ప్రమాదం ఉందని ప్రభుత్వం ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ధాన్యం కొనుగోలు చేపట్టి వరి కళ్ళల్లో ఉన్న ధాన్యాన్ని తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వెంబడి సురేందర్, వెలగనూరు సర్పంచ్ మానస తులసి, కన్నెపల్లి మాజీ సర్పంచ్ రజిని సురేందర్, ఉపసర్పంచ్ దుమ్మని సత్తయ్య, నాయకులు గురువయ్య రాజన్న, రమేష్, చంద్రమౌళి పాల్గొన్నారు.




## డ్యాన్స్, డ్రామా శిక్షణ తరగతుల పోస్టర్ విడుదల



మనకొండూరు ఏప్రిల్ 25(మనం న్యూస్) : వేసవి సెలవుల సందర్భంగా స్పార్కిల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ (గుండ్లపల్లి )లో మే 2వ తేది నుండి నెల రోజులు నిర్వహించనున్న డాన్స్ , డ్రామా (చిల్డ్రన్ ఆక్టింగ్ )క్లాస్సేస్ సంబందించిన పోస్టర్ ను శనివారం సర్పంచ్ లు చింతల అనిల్ (గుండ్లపల్లి స్టేజి), సొల్లు అజయ్ వర్మ (గునుకుల కొండాపూర్ ), సామ రాజిరెడ్డి (పీచుపల్లి ) ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో స్పార్కిల్ స్కూల్ యాజమాన్యం, మాస్క్ ఇన్స్టిట్యూట్ (ఆక్టింగ్ ), డిస్క్ డాన్స్ అకాడమీ కోచ్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాస్క్ ఇన్స్టిట్యూట్, డిస్క్ డాన్స్ అకాడమీ, కరీంనగర్., స్థానికులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన పూరెళ్ల రాజశేఖర్



రామడుగు ఏప్రిల్ 25(మనం న్యూస్) : బీజేపీ మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో రామడుగు మండలానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి పురేళ్ల రాజశేఖర్ బీజేపీ లో చేరారు. ఆయనకు జిల్లా శాఖ అధ్యక్షులు గంగడి కృష్ణారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీని బలోపేతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పు శ్రీనివాస్, బండ తిరుపతి రెడ్డి, మహిళ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు మామిడిపెల్లి చైతన్య, దళిత మోర్చా మండల అధ్యక్షుడు చంటి జితేందర్, యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రామ్, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్, బూత్ అధ్యక్షుడు కడారి శ్రీనివాస్, మాదం శివ, వేముల రమేష్, వడ్లూరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ



జైపూర్ , ఏప్రిల్ : 25 (మనం న్యూస్) : జైపూర్ మండల పరిధిలోని ఇందారం గ్రామంలో శనివారం ఉపాధి హామీ కూలీలకు సర్పంచ్ ఫయాజ్ ఉద్దీన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా పనులకు వచ్చే కూలీలు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఎండలు ముదురుతున్న వేళ కూలీల దాహార్తిని తీర్చేందుకు సర్పంచ్ తీసుకున్న చొరవ పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎల్కటూరి శివ, వార్డు సభ్యులు దగ్గుల రమేష్, నాయకులు పాగాల పున్నం యాదవ్, నల్లి శ్రీకాంత్, చిప్పకుర్తి సతీష్ తదితరులు పాల్గొని కూలీలకు మజ్జిగ అందజేశారు.

# ప్రారంభానికి ఐడిఓసిని సిద్ధం చేయండి

**-బ్యాలెన్స్ వర్క్ సత్వరమే పూర్తి కావాలి**

**-జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశం**

**-పనుల పురోగతిపై సమీక్ష**



కరీంనగర్ ఏప్రిల్ 25(మనం బ్యూరో)..నూతనంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ కాంప్లెక్స్ బ్యాలెన్స్ పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారుల ఆదేశించారు. తద్వారా జూన్ రెండులోగా ప్రారంభానికి కాంప్లెక్స్ ను అన్ని రకాలుగా సిద్ధం చేసి ఉంచాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ కాంప్లెక్స్ పనుల పురోగతిపై శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ తన చాంబర్లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇంకా మిగిలి ఉన్న పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన మిగిలిన పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. జూన్ రెండు లోగా అన్ని పనులు పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని పేర్కొన్నారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ డి శ్రీనివాస్ రెడ్డి ఆర్డీవో కే మహేశ్వర్ ఆర్ అండ్ బి ఎస్ఈ కే రామ్, ఈఈ నరసింహ చారి పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 42 ఏళ్ల సుదీర్ఘ సేవలు అమోఘం



కరీంనగర్ ఏప్రిల్ 25(మనం బ్యూరో).. పోలీసు శాఖలో హోంగార్డుగా చేరి, నాలుగు దశాబ్దాలకు పైగా నిస్వార్థంగా సేవలందించిన అఫ్జల్ మొహమ్మద్ (హ+.52) పదవీ విరమణ సందర్భంగా శనివారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్లో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై, అఫ్జల్ మొహమ్మద్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ, ఎం.టి డ్రైవర్‌గా విధులు నిర్వహించిన అఫ్జల్ మొహమ్మద్, 11-06-1984న విధుల్లో చేరి తన 42 ఏళ్ల సుదీర్ఘ సర్వీసులో ఎంతో అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. పోలీసు శాఖలో హోంగార్డుల పాత్ర కీలకమని, క్షేత్రస్థాయిలో వారు అందించే సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. పదవీ విరమణ పొందిన అఫ్జల్ శేష జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో గడవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది సమక్షంలో అఫ్జల్ మొహమ్మద్‌కు పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. తన సర్వీసు కాలంలో తోటి సిబ్బందితో స్నేహపూర్వకంగా ఉంటూ, విధుల్లో క్రమశిక్షణ పాటించిన ఆయనను పలువురు అధికారులు అభినందించారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో ఏసీపీ (ఏఆర్) ప్రతాప్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ (హోంగార్డ్స్) శ్రీధర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రవి మరియు కమిషనరేట్‌కు చెందిన ఇతర పోలీసు అధికారులు, హోంగార్డులు పాల్గొన్నారు.

# కోరుట్ల గడి బురుజు స్థలాల్లో వీఎల్టీలు రద్దు చేసి మార్కెట్

## యార్డు, పార్కు నిర్మాణం చేయాలని రాస్తారోకో



కోరుట్ల ఏప్రిల్ 25 (మనం న్యూస్) : కోరుట్లలో గడిబురుజు గ్రామకంఠ భూముల పరిరక్షణ కోసం అఖిలపక్ష ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష ఆశాజనకంగా ముగిసింది. ఐదు రోజుల పాటు నిరవధికంగా కొనసాగిన ఈ పోరాటం, ప్రజల ఐక్యత, పట్టుదల ప్రజల సహకారంతో కొనసాగింది. 5వ రోజు దీక్ష లో కూరగాయల అమ్మే మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాంగ్రెస్ , ఎంఐఎం పార్టీలు దీక్షకు సంఘీభావం తెలిపారు. అనంతరం కార్గిల్ చౌక్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. గడి బురుజుల స్థలాలు కాపాడాలని, వీఎల్టీలు రద్దు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దాదాపు అరగంట పాటు రాకపోకలు స్తంభించాయి. ఈసందర్భంగా దీక్షలో పాల్గొన్న కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ వసంత గంగాధర్ మాట్లాడుతూ గడిబురుజు స్థలాలలో నమోదైన వీఎల్టీలపై మున్సిపల్ అధికారులతో చర్చించి అన్ని పార్టీల సహకారంతో రద్దు చేయిస్తామని, ఆ స్థలాలను ప్రజా ప్రయోజనాల కు ఉపయోగపడేలా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగ్ రావు తో మాట్లాడి అభివృద్ధి చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు.బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన కౌన్సిలర్లతో మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో వీఎల్టీల రద్దు అంశాన్ని ప్రస్తావించి తీర్మానం చేయిస్తానని అలా కాని పక్షంలో అ వీఎల్టీల రద్దుకై జిల్లా కలెక్టర్ కు కౌన్సిల్ పక్షాన పిర్యాదు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నిరసన దీక్ష చేస్తున్న అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు చెన్న విశ్వనాథం, డాక్టర్ పేట భాస్కర్, ఎం డి ముజాహిద్, చింత భూమేశ్వర్, ముజుబీర్ రహెమాన్, సుతారి రాములు, షాహేద్ మహ్మద్ షేక్ లకు కొబ్బరి బొండాలు ఇచ్చి దీక్ష విరమణ చేయించారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీ నారాయణ, ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, టిడిపి ఇంచార్జీ మానుక ప్రవీణ్, బిసి సంఘాల నేత శికారి గోపి మహిళా నాయకురాలు హన్మక్కతో పాటు దాదాపు 50 మంది మహిళలు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకుల్లో ఇంధన సాంద్రతపై నిఘా అవసరం!

జైపూర్ , ఏప్రిల్ : 25 (మనం న్యూస్) : జైపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల పరిసర ప్రాంతాల్లోని కొన్ని పెట్రోల్ బంకుల్లో డీజిల్ సాంద్రత (డెన్సిటీ) ఉండాల్సిన ప్రమాణాల కంటే చాలా తక్కువగా ఉండటం పట్ల వాహనదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పెట్రోల్ సాంద్రత 720--775 న్యు/ఎట, డీజిల్ సాంద్రత 820--860 న్యు/ఎట మధ్య ఉండాలి. కానీ, కొన్ని బంకుల్లో డీజిల్ సాంద్రత ఏకంగా పెట్రోల్ స్థాయికి పడిపోవడం కల్తీ అనుమానాలకు తావిస్తోంది. మరీ ముఖ్యంగా, నియమ నిబంధనల ప్రకారం వినియోగదారుడికి ఇచ్చే బిల్లులో ఇంధన సాంద్రత (డెన్సిటీ) వివరాలను కచ్చితంగా ముద్రించాల్సి ఉన్నప్పటికీ, మండలంలోని కొన్ని బంకుల్లో ఆ వివరాలు లేకుండానే బిల్లులు ఇస్తూ నాణ్యతను దాచిపెడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా తక్కువ సాంద్రత కలిగిన ఇంధనం వాడటం వల్ల వాహనాల ఇంజిన్లు త్వరగా పాడవ్వడమే కాకుండా, మైలేజీ తగ్గి వాహనదారులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. కావున, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, మండల పరిధిలోని బంకుల్లో తనిఖీలు నిర్వహించి, బిల్లుల్లో డెన్సిటీ వివరాలు నమోదు చేసేలా చర్యలు తీసుకుని సామాన్య వాహనదారులకు మేలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# కోరుట్ల సీఐ గా లక్ష్మీనారాయణ బాధ్యతల స్వీకరణ



కోరుట్ల ఏప్రిల్ 24 (మనం న్యూస్) : కోరుట్ల నియోజకవర్గం పట్టణంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కె. లక్ష్మీనారాయణ శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. కరినగర్ కమిషనరేట్ పరిధిలోని జమ్మికుంట రూరల్ నుండి కోరుట్ల కు ఆయన బదిలీపై వచ్చారు. ఆయన స్థానంలో వున్న సురేష్ బాబు మెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా వెళ్లారు. మెట్ పల్లి సిఐ గా ఉన్న అనిల్ కుమార్ కు పోస్టింగ్ ఇవ్వలేదు. ఐజి కి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు విడుదల అయ్యాయి. ఈ నేపథ్యంలో శనివారం కోరుట్ల సిఐ గా లక్ష్మీనారాయణ బాధ్యతలు స్వీకరించారు.

# బోరింగ్‌లను మరమ్మతు చేయించిన సర్పంచ్

రామగిరి, ఏప్రిల్ 25 (మనం న్యూస్): రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధి లో చెడిపోయిన బోరింగ్ లను శనివారం సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు ఆధ్వర్యంలో మరమ్మతులు చేశారు. రత్నాపూర్ పరిధి లోని పల్లె మీద మేకల రామ్మూర్తి ఇంటి వద్ద,ఎస్సి వాడలోని మద్దెల బాణయ్య ఇంటి వద్ద, రాంనగర్‌లోని సబ్బు లింగయ్య ఇంటి వద్ద గల బోరింగ్ లను మరమ్మతులు చేయించి ప్రజలకు వాడుకలోకి తెచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భార్గవు ప్రవళిక ప్రశాంత్, వార్డు సభ్యులు అల్లి రమేష్, బత్తిని ప్రశాంత్, పున్నం మని తేజ ,జుట్టు యశోద, కార్యదర్శి గంగుల సంతోష్, కరోబార్ కొండపర్తి శ్రీనివాస్ ,స్థానిక నాయకులు సుంకర విజయ్,పబ్బ మొగిలి, భోగి సతీష్,కెక్కర్ల మోహన్, వేముల రాజు, అమరగొండ శ్రీనివాస్, ఓదెలు, కొదురుపాక భీమయ్య, పిట్ల రవి, నూనె రామచందర్, బల్విందర్ సింగ్, గ్రామ పంచాయతీ సిబ్బంది కొండా శంకర్, కండే సంజీవ్ , బూత్కూరి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



# కరీంనగర్ నగరపాలక సంస్థలో బీజేపీ క్లీన్‌స్వీప్

**-ఐదుగురు కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక**




కరీంనగర్ ఏప్రిల్ 25(మనం న్యూస్).. కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక రాజకీయంగా భారతీయ జనతా పార్టీ విజయం కాదని... ఇది నగర ప్రజల విజయం అని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ లో శనివారం రోజు నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో మేయర్ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశంలో ఐదుగురు కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీతో పాటు ముగ్గురు బీఆర్ఎస్ సభ్యులు కూడ మద్దతు తెలుపుతూ...చేయి ఎత్తి బలపరచడంతో ఐదు స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంది. విజయం సాధించి కో-ఆప్షన్ సభ్యులు గా ఎన్నికైన కన్న కృష్ణ, చిగిరి వెంకటమ్మ, ఎలగందుల నందకుమార్, మైనారిటీ కోటాలో బల్బీర్ సింగ్, అఫీజాబేగంలు గౌరవ మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేసి, గెలుపు పత్రాలను అందించారు. గెలిచిన అభ్యర్థులకు మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ జనతా పార్టీకి చెందిన 34 మంది పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా, బీఆర్ఎస్ కు చెందిన మరో ముగ్గురు సభ్యులు ఎన్నుకోవడంతో ఐదుగురు అభ్యర్థులకు 37 ఓట్ల చొప్పున రావడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో కో-ఆప్షన్ సభ్యుల సేవలు ఎంతో కీలకమని అన్నారు. భారతీయ జనతా పార్టీ తరుపున బరిలో నిలిచిన 5 గురు కో-ఆప్షన్ సభ్యులు విజయం సాధించడంతో మా పాలకవర్గానికి మరింతబలం చేకూరిందని తెలిపారు. ఇటీవల జరిగిన నగరపాలక సంస్థ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి కార్పొరేషన్ మేయర్ పీఠం దక్కడం... కో-ఆప్షన్ ఎన్నికలో కూడ బీజేపీ తన పట్టును నిరూపించుకోవడం కేవలం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తో సాధ్యమైందని కొనియాడారు. ఈ విజయంతో కార్పొరేషన్‌లో బీజేపీ బలం మరింత పెరిగినట్లయిందని... కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో కరీంనగర్ నగరాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ఇంతటి విజయాన్ని అందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ పాలకవర్గ సభ్యులకు నగర ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నగర అభివృద్ధికి పాలకవర్గ సభ్యులతో పాటు కో-ఆప్షన్ సభ్యుల సహకారం చాలా అవసరం అన్నారు. అర్హులైన వ్యక్తులను ఈ పదవులకు ఎంపిక చేయడం చాలై సంతోషంగా ఉందన్నారు. నగర ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండ మా పాలకవర్గం పని చేస్తూ... కరీంనగర్ నగరాన్ని మరింత అభివృద్ధి బాట పట్టిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పై. సునీల్ రావు, కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు సౌకర్యాలు కల్పించాలి



**-సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**

రామడుగు ఏప్రిల్ 25(మనం న్యూస్)..ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, ఉపాధి హామీ పని ప్రదేశంలో ఎండ కాలంలో కనీస సౌకర్యాలైన త్రాగునీరు, మెడికల్ కిట్టు, టెంటు, పారా, గడ్డపార వంటి సౌకర్యాలు కల్పించాలనీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఉపాధి కూలీలకు ఇస్తామన్న ఏడాదికి 12000 వేలు వెంటనే ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం దేశ్రాజుపల్లి గ్రామంలో సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు, బిస్కెట్ ప్యాకెట్లను సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పంపిణీ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పేరు మార్చి విబి జీవంజి పేరుతో కొత్త బిల్లును తీసుకొచ్చిందన్నారు. పాత పద్ధతిలో ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఉపాధి హామీకి నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలను రెండు పూటలు ఫోటో తీయాలని ఆలోచనను విరమించుకోవాలన్నారు. ఉపాధి కూలీలను ఆదుకునేందుకుప్రభుత్వం 200 రోజులు పని కల్పించి రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రప్రభుత్వంసవరించినవ్యవసాయ కార్మికుల వేతనాలను అమలుచేసి గ్రామ సభలు నిర్వహించి పెరిగిన కూలి రేట్లను గ్రామాలలో ప్రచారం చేయాలని కోరారు. 50 సంవత్సరాలు నిండినవ్యవసాయ కార్మికులకు 7500 రూపాయలు పింఛన్ ఇవ్వాలన్నారు. వేసవి కాలం సమీపిస్తున్నందున గ్రామాలలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పని ప్రదేశంలో కనీస సౌకర్యాలైన త్రాగునీరు, మెడికల్ కిట్టు, టెంటు, పారా, గడ్డపార వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వ్యవసాయ కార్మికులకు ఇస్తామన్నా ఏడాదికి 12,000 రూపాయలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం సమగ్ర కేంద్ర శాసన చట్టం చేయాలని పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కసిరెడ్డి సురేందర్ రెడ్డి,మండల కార్యదర్శి రవీందర్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యుడు మచ్చ రమేష్. సిపిఐ పార్టీ మండల నాయకులు వేముల మల్లేశం ఎలిగేటి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సెలూన్ కార్మికుడిపై దురుసు ప్రవర్తన

**- కరీంనగర్ త్రీ టౌన్ ఎస్ఐ సస్పెన్షన్**

**- కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**



కరీంనగర్ ఏప్రిల్ 25(మనం బ్యూరో).. కరీంనగర్ నగరంలోని దుర్గమ్మగడ్డ, ఖాన్‌పురా ప్రాంతంలో ఉన్న ఒక హెయిర్ కట్టింగ్ సెలూన్ లో పోలీసు అధికారి ప్రవర్తనకు సంబంధించిన ఘటనపై విచారణ చేపట్టిన ఉన్నతాధికారులు సదరు అధికారిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం ఉదయం సుమారు 07:30 గంటల సమయంలో కరీంనగర్ 3 టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ ఎన్. చైతన్య చందర్, 'న్యూ ప్రజా హెయిర్ స్టైల్' సెలూన్‌కు వెళ్లారు. ఆ సమయంలో షాప్ శుభ్రపరిచే పనుల్లో నిమగ్నమై ఉన్న కార్మికుడు పగడాల రాము (50) ఎస్ఐను చూసి మర్యాదపూర్వకంగా "అన్నా కూర్చో" అని పలికారు. దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఎస్ఐ, బాధితుడిని అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా అతనిపై చేయిచేసుకున్నాడు. ఈ దృశ్యాలన్నీ సెలూన్‌లోని సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అయి, సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఘటన జరిగిన సమయంలో ఎస్ఐ చైతన్య చందర్ ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద బందోబస్త్ విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్నట్లు విచారణలో తేలింది. సామాన్య పౌరుడిపై దాడి చేయడం, అధికార దుర్వినియోగానికి పాల్పడటం మరియు విధి నిర్వహణలో అనుచితంగా ప్రవర్తించినట్లు విచారణ నివేదికలో స్పష్టమవ్వడంతో.. కరీంనగర్ సీపీ గౌష్ ఆలం మరియు రాజన్న జోన్-3 డి.ఐ.జి. సిఫారసు మేరకు ఉన్నతాధికారులు సదరు ఎస్ఐను సస్పెండ్ చేశారు. పోలీస్ శాఖ క్రమశిక్షణకు మారుపేరు. సామాన్య ప్రజలతో అసభ్యంగా ప్రవర్తించినా, చట్టాన్ని అతిక్రమించి అధికారాన్ని దుర్వినియోగం చేసినా ఎంతటి వారినైనా సహించేది లేదు. క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవు అని కరీంనగర్ సీపీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ఓటర్ జాబితాన్ని మ్యాపింగ్ చేసుకోవాలి

**- తాసిల్దార్ రాంపల్లి రాముడు**

కాల్వ శ్రీరాంపూర్ మనం న్యూస్ ఏప్రిల్ 25 : శ్రీరాంపూర్ మండలం లోని పోలింగ్ కేంద్రాలలో ఉన్న ఓటర్లు వారి యొక్క పేరు ను 2002 ఓటరు జాబితాలోని వారి పేరుతో మ్యాపింగ్ చేసుకోవాలని మరియు 2002 తర్వాత ఓటరు జాబితాలో ఉన్న ఓటర్లు వారి తల్లితండ్రులతో మ్యాపింగ్ చేసుకోవాలని తెలియచేయడమైనది. ఇందులో భాగంగా శ్రీరాంపూర్ తహసీల్దార్ డా. రాపెల్లి రాముడు బి ఎల్ ఓ లతో , అన్నిగ్రామాల ప్రజాప్రతినిధులతో,మండల పార్టీ అధ్యక్షులతో మరియు మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి మ్యాపింగ్ శాతం పెంచడానికి ఓటర్లలో అవగాహన కల్పించాలని తెలియచేశారు. ఇందులో భాగంగా గ్రామ స్థాయి ఉద్యోగుల మరియు వారి కుటుంబ సభ్యుల మ్యాపింగ్, గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధుల మరియు వారి కుటుంబ సభ్యుల మ్యాపింగ్, మహిళా సంఘాల సభ్యుల మ్యాపింగ్, ఈ జి ఎస్ వర్కర్స్ ఓటర్ల మ్యాపింగ్, యువజన సంఘాల,కుల సంఘాల మరియు ఇతర వర్గాల ఓటర్ల మ్యాపింగ్ కోసం ప్రత్యేక కౌంటర్ లని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఓటర్లు వారి సంబంధిత బి ఎల్ ఓ ల దగ్గరికి వివరాలతో వెళ్లి కలిసి మ్యాపింగ్ చేసుకోవాలని తద్వారా ఓటరు జాబితా శుద్ధి చేయడంలో మరియు నవీనికరణ లో మనం అందరం భాగస్వామ్యం కావాలని తహసీల్దార్ తెలియచేశారు.



## వాసవిమాత జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించినందుకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ధన్యవాదాలు తెలిపిన వైశ్య నాయకులు



జగిత్యాల ఏప్రిల్ 25 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాసవి మాత జయంతిని అధికారిక రాష్ట్ర పండుగగా ప్రకటించడం పట్ల ఆర్యవైశ్య సమాజం హర్షం వ్యక్తం చేస్తోందని, ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఆర్య వైశ్యుల తరుపున నూనె శ్రీనివాస్, పబ్బ శ్రీనివాస్, దువ్వ రాజు, గోలి శ్రీనివాస్, ఉత్తురి ఈశ్వర్, గునిశెట్టి రవీందర్ లు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వాసవి మాత జయంతి అనేది ఆర్యవైశ్యుల ఆధ్యాత్మిక, సాంస్కృతిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగ అని అన్నారు. ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ దశమి రోజున జరుపుకునే ఈ జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించడం ద్వారా ప్రభుత్వం ఆర్యవైశ్యుల భావోద్వేగాలను గౌరవించినట్టయిందని పేర్కొన్నారు. ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ ప్రకారం, వాసవి మాత జయంతి రోజున రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా వేడుకలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం ఎంతో అభినందనీయం అని తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా గ్రామీణ స్థాయి నుంచి పట్టణాల వరకు వాసవి మాత జయంతి ఉత్సవాలు మరింత భక్తి, శ్రద్ధలతో నిర్వహించబడతాయని అన్నారు.

## సర్పంచ్ గన్న సతీష్ చొరవతో ఘనపూర్ చిన్నవాడలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



నెన్నెల, ఏప్రిల్ 25 (మనం న్యూస్):ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తూ సేవా భావాన్ని చాటుకుంటున్న ఘనపూర్ గ్రామ సర్పంచ్ గన్న సతీష్ మరోసారి తన చురుకుదనాన్ని నిరూపించారు. గ్రామంలోని చిన్నవాడలో బోర్‌వెల్ పనిచేయక తాగునీటి సమస్య తీవ్రంగా మారిన నేపథ్యంలో, స్థానిక ప్రజలు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగానే ఆయన తక్షణమే స్పందించారు. వెంటనే కొత్త బోర్ మోటార్‌ను ఏర్పాటు చేయించి, నీటి సరఫరాను పునరుద్ధరించడం ద్వారా ప్రజలకు ఉపశమనం కలిగించారు. సర్పంచ్ గన్న సతీష్ తీసుకున్న వేగవంతమైన చర్యలతో చిన్నవాడ ప్రజల నీటి ఇబ్బందులు పూర్తిగా తొలగిపోయాయి. ప్రజల అవసరాలను అర్థం చేసుకుని తక్షణ పరిష్కారం చూపిన సర్పంచ్‌కు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. "ఎప్పటికప్పుడు సమస్యలను గుర్తించి పరిష్కరిస్తున్న నాయకుడు" అంటూ స్థానికులు ఆయన సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవరకొండ రజిత శ్రీనివాస్, వార్డు సభ్యులు దూగుట కిరణ్, జనగామ దేవమ్మ, అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు అంగలి సతీష్, కొమ్ము భీమేష్, కొప్పుల రామస్వామి, గన్న శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను సన్మానించిన ఎల్క కమలాకర్



మల్లాపూర్ ఏప్రిల్ 25 (మనం న్యూస్) మండలానికి బదిలీపై వ చ్చిన తహసీల్ధార్ కే. రాంచంధర్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కుడు ఎల్క కమలాకర్ శనివారం మండల కేంద్రంలో గల తహసీల్ధార్ కార్యాలయంలో ఘనంగా సన్మా నం చేశారు. ఈ సందర్భంగ కమ లాకర్ మాట్లాడుతూ. పెద ప్రజల కు నిరంతరం సేవ చేయాలని, ప్ర జల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తహసీల్ధార్ ను కోరినట్లు అయన తెలిపారు. అనంతరం తహసీల్ధార్ మాట్లాడు తూ నిత్యం ప్రజలకు అందుబాటు లో ఉంటూ మీ అందరి సహకా రం తో సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్ ఐ లు రాజేష్, అశోక్ మరియు రె విన్యూ సిబ్బంది తదితరులున్నా రు.

## కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర



రాజన్న సిరిసిల్ల , ఏప్రిల్ 25(మనం ప్రతినిధి ):రైతులు తాము కష్టపడి పండించిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు. ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లి, గొల్లపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు.

### రైస్ మిల్లుల్లో తనిఖీ

ఎల్లారెడ్డిపేట మండలంలోని శ్రీ లలిత పరమేశ్వరీ, రుద్ర శివ ఇండస్ట్రీస్, శ్రీ రాజరాజేశ్వర ఇండస్ట్రీస్, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ మిల్లును అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. మిల్లులకు ధాన్యం లోడ్ తో వచ్చిన వాహనాలను ఆలస్యం చేయకుండా దింపుకొని వాహనాలు తిరిగి కొనుగోలు కేంద్రాలను వెళ్లేలా సహకరించాలని సూచించారు.

## బెంగళూరు 'నోబ్' కార్యక్రమానికి హాజరైన చెన్నూరు యూత్ కాంగ్రెస్ నాయకులు



జైపూర్ , ఏప్రిల్ :25 (మనం న్యూస్): బెంగళూరులోని కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ( కెపిసిసి) కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రతిష్టాత్మక 'నోబ్' (ఎంన్ ఓ బి) కార్యక్రమానికి చెన్నూరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, యువత పాత్ర , భవిష్యత్తు రాజకీయ వ్యూహాలపై జాతీయ నాయకత్వం వారికి దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గ స్థాయిలో పార్టీని మరింత క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడం మరియు ప్రజా సమస్యలపై పోరాటాలను ఉధృతం చేయడంపై ఈ సమావేశంలో చర్చించారు.కర్ణాటక పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ శిక్షణా తరగతులు తమలో సరికొత్త ఉత్సాహాన్ని నింపాయని, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ చెన్నూరులో కాంగ్రెస్ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా యువ నాయకులు స్పష్టం చేశారు.

## ప్రజలే తమ వివరాలను నమోదు చేసుకోవాలి




గోదావరిఖని , ఏప్రిల్ 25 (మనం న్యూస్): జన గణన-2027 లో భాగంగా ఆదివారం నుండి స్వీయ గణన కార్యక్రమం ఆరంభం అవుతుందని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె అరుణ శ్రీ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఉదయం 9 గంటలకు నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రారంభ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. స్వీయ గణనలో భాగంగా ప్రజలే తమ వివరాలను నమోదు చేసుకునే సౌకర్యం ఆన్ లైన్ లో ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. స్వీయ గణన చేసుకోవడానికి ముందుగా ఆన్లైన్ లో **Https://se.census.gov.in** అనే లింక్ తెరిచి సెల్ఫ్ ఎన్యూమరేషన్ (హెచ్ఎల్ఓ) లాగిన్ వద్ద తెలంగాణ ఎంపిక చేసి క్యాప్చ ఎంటర్ చేసి వెరిఫై ఒ ప్రొసీడ్ క్లిక్ చేస్తే వెల్ కమ్ పేజీ తెరుచుకుంటుందని అన్నారు. ఈ పేజీలో కుటుంబ పెద్ద పేరు, మొబైల్ నంబర్ నమోదు చేయాలని, ఆ తరువాత వచ్చిన ఓటిపి ఎంటర్ చేసి మళ్ళీ వెరిఫై ఒ ప్రొసీడ్ క్లిక్ చేయాలని తెలిపారు. ఆ తరువాత నచ్చిన భాషను ఎంచుకొని జిల్లా, పట్టణం, పిన్ కోడ్ వివరాలు నమోదు చేయాలని కోరారు. మొబైల్ లో లొకేషన్ ఆన్ చేసి, ఎవరి ఇంటి వద్ద వారు రెడ్ మార్క్ సెట్ చేయాలని తెలిపారు. ఇళ్ల వివరాలకు సంబంధించిన 33 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి, ప్రివ్యూ ద్వారా చెక్ చేసి సబ్ మిట్ చేసిన తరువాత హెచ్ తో ప్రారంభమయ్యే 11 అంకెల సెల్ఫ్ ఎన్యూమరేషన్ ఐడి నెంబర్ వస్తుందని తెలిపారు. దాన్ని స్క్రీన్‌షాట్ తీసుకొని లేదా నమోదు చేసుకుని భద్రపరిచి గణన అధికారి ఇంటికి వచ్చినప్పుడు చూపిస్తే వారు అప్రూవ్ చేస్తారని అన్నారు. అయితే ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నంబర్ ఉపయోగించాలని తెలిపారు. దీంతో సమయం ఆదా అవుతుందని తెలిపారు. ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

# వ్యవసాయ, విద్యుత్-శాఖ అధికారుల సమన్వయ లోపం... రైతుకు శాపం

**-వ్యవసాయ అధికారుల సూచనతో వేసిన పామాయిల్ పంటకు విద్యుత్ అధికారుల నోటీసులు**





జమ్మికుంట, ఏప్రిల్ 25 (మనం న్యూస్): వ్యవసాయ, విద్యుత్ శాఖ అధికారుల సమన్వయ లోపంతో ఓ రైతు లక్షల విలువైన పంటను కోల్పోయే పరిస్థితి నెలకొంది. వ్యవసాయ అధికారుల సూచనతో వేసిన పామాయిల్ పంటకు విద్యుత్ అధికారుల నోటీసులు ఇచ్చిన సంఘటన జమ్మికుంట మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... జమ్మికుంట మండలం శంభునిపల్లి గ్రామానికి చెందిన రైతు చింతల శ్రీనివాస్ తనకు చెందిన సర్వేనెంబర్ 272/ఊ/1, 278/దీ, 279/దీ/ఊ లలోని సుమారు నాలుగు ఎకరాల భూమిలో గతంలో వరి పంట సాగు చేసేవారు. అప్పుడు ప్రతి సంవత్సరం సుమారు 5 నుంచి 6 లక్షల రూపాయల ఆదాయం వచ్చేదని ఆయన తెలిపారు. ఈ క్రమంలో వ్యవసాయ అధికారులు గ్రామంలో రైతులను పామాయిల్ సాగు వైపు ప్రోత్సహిస్తూ, మంచి లాభాలు వస్తాయని చెప్పడంతో శ్రీనివాస్ వారి సహకారంతో మూడేళ్ల క్రితం పామాయిల్ పంటను సాగు చేశారు. పంట వేసే సమయంలో వ్యవసాయ అధికారులు హైటెన్షన్ వైర్లను చూసినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు ఉండవని భరోసా ఇవ్వడంతోనే పంట సాగు చేసినట్లు రైతు తెలిపారు. మూడేళ్ల తర్వాత పంట చేతికి వచ్చే సమయంలో పామాయిల్ తోట మీదుగా హైటెన్షన్ విద్యుత్ వైర్లు ఉన్నాయంటూ విద్యుత్ అధికారులు పంటను తొలగించాలని నోటీసులు జారీ చేయడంతో రైతు శ్రీనివాస్ తీవ్ర ఆందోళనకు గురయ్యాడు.

"పంట తొలగిస్తే మూడేళ్లుగా పెట్టిన పెట్టుబడి, శ్రమ మొత్తం వృధా అవుతుంది. నష్టపరిహారం ఎవరు చెల్లిస్తారు?" అని ఆయన ప్రశ్నిస్తున్నారు. వ్యవసాయ అధికారుల సలహాతో సాగు చేసిన పంటను ఇప్పుడు విద్యుత్ అధికారులు తొలగించాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. పామాయిల్ పంట మూడేళ్ల తర్వాతే దిగుబడి ఇస్తుంది. ఇప్పుడు పంట తొలగిస్తే రైతుకు లక్షల్లో నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో రైతు నష్టపోతున్నాడని స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో నష్టపరిహారం అందించాలని, రైతుకు న్యాయం చేయాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# రైతు ప్రభుత్వం కాదు రాక్షస ప్రభుత్వం



మల్యాల, ఏప్రిల్ 25,( మనం న్యూస్): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు పాలకవర్గాలను నామినేటెడ్ పద్ధతిలో నియమించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని సహకార సంఘాలకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించాలని బిజెపి మల్యాల మండల అధ్యక్షులు గాజుల మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2023లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి రైతు ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి అనేక హామీలు ఇచ్చిందని వాటి అమలులో ప్రభుత్వం వైఫల్యం చెందడం వల్లనే రైతులకు భయపడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎన్నికలు జరపకుండా పాలకవర్గాలను నామినేటెడ్ పద్ధతిలో ఎన్నుకోవడానికి మంత్రిమండలి తీసుకున్న నిర్ణయము హేయమైన చర్య అని సహకార సంఘాలను నిర్వీర్యం చేయడానికి ఇలాంటి నిర్ణయం తీసుకుందని గాజుల మల్లేశం ఆరోపించారు. ఎన్నికల సమయంలో రైతు ఓటర్లను ఆకర్షించడానికి ఎకరానికి సంవత్సరానికి 15,000 రైతు భరోసా ఇస్తామని రెండున్నర సంవత్సరాల కాలంలో ఎకరానికి 12,000 చొప్పున ఒక్కసారి మాత్రమే రైతు భరోసా ఇచ్చారని గత నెల రోజుల కాలంలో ఎకరానికి 6000 చొప్పున రెండు విడతలుగా రెండు ఎకరాలకు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుని కౌలు రైతులను గాలికి వదిలేశారని అన్నారు. వరికి క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని తరువాత సన్నవడ్లకు మాత్రమేనని సన్నాయి నొక్కులు నొక్కుతూ బోగస్ మాటలతో రైతులను మోసం చేశారని అన్నారు. ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు చేయలేదని ప్రభుత్వ పెద్దలు మాత్రం రెండు లక్షల రుణమాఫీ చేశామని కానీ అవి రైతుల ఖాతాలో పడ్డాయో లేదో మాకు తెలియదు అంటూ స్వయంగా ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని అన్నారు. గత సంవత్సరం ఖరీఫ్ రబి సీజన్లలో రైతులు యూరియా కోసం చెప్పరాని తిప్పలు పడ్డారని పండించిన పంటను సకాలంలో కొనుగోలు చేయక అకాల వర్షాలకు నష్టపోతే ప్రభుత్వం ఏనాడు పట్టించుకోలేదని అతివృష్టి వల్ల పంట నష్టపోయిన రైతులకు నయాపైసా నష్టపరిహారం ఇవ్వలేదని అన్నారు. గత రెండున్నర ఏళ్లలో రైతులు ప్రమాదవశాత్తు మరణిస్తే ఏ ఒక్క రైతుకు కూడా రైతు బీమా ఇవ్వలేదని అందుకే ప్రత్యక్ష ఎన్నికలు జరిగితే రైతుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని గ్రహించిన కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ సహకార సంఘాలకు నామినేటెడ్ పద్ధతిలో పాలకవర్గాలను నియమించాలనుకుంటుందని అందుకే ఇది రైతు ప్రభుత్వం కాదని రాక్షస ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు.

# అధికారుల అలసత్వం.. ప్రారంభం కాని ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అన్నదాతల పడిగాపులు**

**వారం గడుస్తున్నా ప్రారంభం కొనుగోలు కేంద్రాలు**

**వానలు పడితే తీవ్రంగా నష్టపోయే ప్రమాదం**

**బిఆర్ఎస్ హయాంలో ఎదురు చూడకుండానే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**



గంగాధర, ఏప్రిల్ 25,( మనం న్యూస్ ): గంగాధర మండలంలోని ఆయా గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పుడు ప్రారంభం చేస్తారా అని రైతులు ఎదురు చూస్తున్నారని ఉప్పర మల్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ బొల్లాడి మంజుల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పర మల్యాల గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో ధాన్యం పోసి వారం గడుస్తున్న కేంద్రాన్ని ప్రారంభించలేదని అన్నారు. గంగాధర మండల వ్యాప్తంగా ఇప్పటికే వరికోతలు ప్రారంభమయ్యాయని కానీ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో అధికారులు అలసత్వం వహిస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు ఎదురు చూడకముందే ధాన్యాల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలు ఎప్పుడెప్పుడు ఏర్పాటు చేస్తారా అని ఎదురుచూడాల్సి వస్తుందనీ అన్నారు. ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కావాల్సి ఉందని, ఇంకా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయక పోవడంపై మండిపడ్డారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ప్రణాళిక పక్బందీంగా సిద్ధం చేసి అధికారులు అమలు చేసేలా చర్యలు తీసుకునేవారని గుర్తు చేశారు. అకాల వర్షాలు పడితే తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరిచి వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యం తూకం వేయాలని రైతుల పక్షాన కోరారు. తాజా మాజీ సర్పంచ్ వెంట పలువురు రైతులు ఉన్నారు.

# రోడ్డు మధ్యలో తవ్వకాలు... ప్రజల ప్రాణాలతో ఆటలు!

చిగురుమామిడి, ఏప్రిల్ 25 : (మనం న్యూస్) : మండలం లోని ఇందుర్తి గ్రామం లో బైపాస్ రోడ్డుని అడ్డంగా తవ్వడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా, హెచ్చరిక బోర్డులు లేకుండా రోడ్డు మధ్యలో గుంతలు తవ్వడం ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారింది. ప్రతి రోజు వందలాది వాహనాలు ప్రయాణించే ఈ మార్గంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకంగా రాత్రి వేళల్లో లైటింగ్ లేకపోవడం వల్ల ప్రమాదాల ముప్పు మరింత పెరిగింది. చిన్నపిల్లలు, వృద్ధులు, ద్విచక్ర వాహనదారులు గుంతల్లో పడే పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఇప్పటికే కొన్ని చిన్నపాటి ప్రమాదాలు చోటుచేసుకున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని , తక్షణమే రోడ్డుపనులను చపునరుద్ధరించాలని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగుచర్యలు చేపట్టాలని కోరారు,

